నవతెలంగాణ

1

నల్లగొండ

సోమవారం | ఫిబ్రవరి 03, 2025 | www.navatelangana.com

నలంద విద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-నాగార్జునసాగర్



2001-02 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు నాగార్జునసాగర్‌లో ఆదివారం కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం నాగార్జున సాగర్ బుద్ధవనం సిద్ధార్థ హెూటల్ వద్ద 23 సంవత్సరాల తర్వాత కలుసుకొని విద్యార్థులు గత అనుభవాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుతం వారి యొక్క బాధ్యతలను గుర్తు చేస్తూ నలంద ఉపాధ్యాయ బృందంతో పాలుపంచుకోవడం జరిగింది. ఇందులో నలంద విద్యాలయం బృందం జలంధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి ,రామ్మోహన్ రెడ్డి ,మహేందర్రెడ్డి ,రామకృష్ణారెడ్డి, చలమల వెంకటరెడ్డి, మరియు పిఈటి ఎడవల్లి రాంబాబు , మరియు ఉపాధ్యాయ బృందంతో పాటు మహమ్మద్ ముబీన్, ప్రదీప్, ఆర్ సౌమ్య ,ఎం శ్రీకాంత్ లు పాల్గొని పూర్వ ఉపాధ్యాయులందరికి కూడా ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎస్సై

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని వట్టిపల్లి గ్రామంలో నేటి నుండి 6వ తేదీ వరకు నిర్వహించబోయే శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించబోయే విపిఎల్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ఎస్సై ఎం.కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొడాల అల్వాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల కాశయ్య,దేవాలయ చైర్మన్ సిరిసవాడ బిక్షం,ప్రధాన కార్యదర్శి కొంపెల్లి నాగరాజు గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సల్వోజు బిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ కార్మికులు హక్కుల సాధనలో భాగస్వామ్యం కావాలి

- జూలకంటి రంగారెడ్డి, తుమ్మలపల్లి వీరారెడ్డి
- సీఐటీయూలో చేరిన నాట్కో, మున్సిపాలిటీ కార్మికులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



సీఐటీయూ కార్మికులు తమ హక్కుల సాధనలో, హక్కుల కోసం పోరాటంలో అందరూ భాగస్వామ్యం కావాలని సీపీఐ(ఎం) మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి వీరారెడ్డిలు పిలుపునిచ్చారు. ఆదివారం నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్, హిల్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక నాట్కో ఫార్మా కంపెనీకి చెందిన కార్మికులు, నందికొండ మున్సిపాలిటీ చెందిన కార్మికులు భారీ సంఖ్యలో సీఐటీయూ యూనియన్‌లో సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కె. బషీర్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా నాట్కో, నందికొండ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలను వారికి తెలియజేశారు. అనంతరం సీపీఐ(ఎం) మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నాట్కో, మున్సిపాలిటీ కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ప్రపంచం మొత్తం ఎర్రజెండా వైపు చూస్తుందని దేశంలో, రాష్ట్రంలో కార్మిక రాజ్యం రావాలని వాక్యానించారు. కార్మిక రంగాన్ని సంఘటిత పరిచి యూనియన్లను ఏర్పాటు చేసి ఎంతవరకు సాధ్యమైతే అంతవరకు పోరాటం చేసేదే సీఐటీయూ యూనియన్ అని, గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం చేసే సత్తా ఒక్క సీఐటీయూ యూనియన్‌కే ఉందని ఆయన అన్నారు. అనంతరం సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి వీరారెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ పోరాటం చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికుల పొట్టలు కొట్టి యాజమాన్యులకు లబ్ధి చేకూరేలా పారిశ్రామిక విధానాన్ని అమల్లోకి తెస్తుందన్నారు. 78 ప్రభుత్వ శాఖలను ప్రైవేటీ కరణ చేసే విధంగా కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. ఎల్ఐసిని విదేశీ సంస్థలకు అప్పజెప్పే విధంగా పన్నాగం పన్నుతుందన్నారు. ఉత్పత్తి చేసే కార్మిక రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. పోరాడితే వచ్చేది హక్కు అని పోరాటం ద్వారానే సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు. మున్సిపాలిటీలు కొత్తగా ఏర్పాటు చేసినప్పుడే వాటి వనరులు కూడా సమకూర్చుకొని ఉంటే నందికొండ మున్సిపాలిటీలో నిధుల సమస్య ఉండేది కాదన్నారు. నందికొండ మున్సిపాలిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్మికుల ఐక్యతే సీఐటీయూ లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్ రెడ్డి నాగిరెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ కె బషీర్, ఉపాధ్యక్షులు అవుతా సైదులు, చిరు నాగార్జున, మల్లయ్య, ప్రజానాట్యమండలి సభ్యులు చంద్రయ్య, నాగార్జునసాగర్ సీఐటీయూ నాయకులు బత్తుల గోవింద్, ఆనంద్ పాల్, రోశయ్య మరియు స్థానిక నాట్కో నందికొండ మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

బీజేపీ మంత్రులు, ఎంపీలు రాజీనామా చేయాలి

కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ శనివారం ప్రకటించిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా దక్కిందని తెలంగాణ రాష్ట్రం నుండి బీజేపీ ప్రభుత్వంలో ఇద్దరు మంత్రులు, 8 మంది ఎంపీలు దీనికి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నాగార్జునసాగర్‌లో విలేకరులతో వారు మాట్లాడుతూ శనివారం కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించిన భారీ బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, అది కార్పొరేట్ శక్తులకు లాభం చేకూరేలా మధ్యతరగతి వాళ్ళకి నష్టం కలిగేలా, సామాన్యులకు ఉపయోగము లేని బడ్జెట్ అని జూలకంటి రంగారెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నుండి ఇద్దరు మంత్రులు 8 మంది ఎంపీలు ఉన్న తెలంగాణకు చేసింది ఏమీ లేదన్నారు. వీరు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం కాకులను కొట్టి గద్దలకు వేసినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అన్ని సంఘాలను కలుపుకొని దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలని నిర్వహించ తలపెట్టినట్లుగా వారు తెలిపారు. వీరితోపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి వీరారెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

చిరస్మరణీయుడు రంగశాయిరెడ్డి

- నివాళులర్పించిన మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు



కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యడవల్లి రంగశాయి రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయడని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తుమ్మడం గ్రామంలో రంగశాయిరెడ్డి ఆత్మీయ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రంగశాయి రెడ్డి ఎప్పుడు పదవుల కోసం ఆశ పడలేదని ఎలాంటి పదవులు లేకున్నా ప్రజా సేవలోనే ప్రాణాలు వదిలారని కొనియాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పాటిష్టత కోసం నిరంతరం కృషి చేసి తమ గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన లేకున్నా ఆయన కోరుకున్న అభివృద్ధిని మాత్రం కచ్చితంగా చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ సభ్యులు ఎంసీ కోటిరెడ్డి మార్కెట్ చైర్మెన్ అంకతి సత్యం డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్ మాజీ జడ్పీటీసీ నందికొండ రమేశ్వరి మట్టారెడ్డి కొండా శ్రీనివాస్‌రెడ్డి ముంగి శివమారయ్య కందుకూరి బాబు గడ్డం గోవింద్ రెడ్డి పోలే రవి లేకుమాల మధు బాబు పాల్గొన్నారు.

ముస్తాబౌతున్న తిరుమలకొండ





- ఈ నెల 12 నుంచి శ్రీ తిరుమలనాథ స్వామి జాతర

నవతెలంగాణ-పెద్దవూర

ఈ ఆలయానికి ఒక విశేషం ఏంటంటే ఒకసారి తిరుమలనాథ స్వామిని దర్శించినవారు తప్పకుండ మళ్ళీ పదే పదే వెళ్తారని చెబుతుంటారు. అయితే కలియుగ భగవానుడు శ్రీ వేంకటేశ్వరస్వామి తిరుమల నాథ స్వామిగా ఇక్కడ ఎలా వెలిసాడు ? ఈ ఆలయానికి గల స్తలపురాణం ఏంటి ? ఈ ఆలయ విశేషాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర, తిరుమలగిరి సాగర్ మండలాల సరిహద్దులోని కుంకుడు చెట్టు తండ మరియు కోనేటిపురంలోని తిరుమల కొండ మీద 2,248 మీటర్ల ఎత్తులో వెలసిన తిరుమలనాథ స్వామి పెద్దవూర నుంచి10 మీటర్లదూరంలో నాగార్జున సాగర్, హాలియా ప్రధాన రహదారి ప్రక్కన కుంకుడు చెట్టు తండా సమీపంలోని కోనేటి పురం శివారులో కొలువైవున్నారు. ఈ గ్రామం నందు పురాతన విష్ణు క్షేత్రంగా పిలవబడే శ్రీ తిరుమలనాథ స్వామి వారి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు తిరుమల నాథుని కళ్యాణం మహా ఘనంగా నిర్వహించనున్నారు.

ఆలయ స్థల పురాణం..

ఈ ఆయ స్థలపురాణానికి వస్తే, ద్వాపరయుగంలో కీకారణ్యంగా ఉన్న ఈ ప్రాంతంలో మోక్షం కోరి ఇద్దరు మునులు కోనేటిపురంలోని గట్టు ప్రాంతం సేదతీరుటకు గాను చెట్టుకింద కూర్చున్నారు. నలుగురు దొంగలు అక్కడ కూర్చున్న మునులవద్దకు వెళ్లి వారివద్ద వున్న కమండలం, రుద్రాక్షలు, కొంత పైకం తీసుకొని కొద్దిదూరం వెళ్లాక ఆదొంగలకు కళ్ళు కనిపించక దారితెలవక అర్తనాదాలు చేశారు. తప్పును తెలుసుకుని వారు దోచిన వస్తువులు తిరిగి ఇచ్చివెళ్లారు. ఆమునులు అక్కడి నుంచి వెళ్ళిపోతుండగా కూర్చున్న చెట్టు కిందికి వంగి వారికీ అడ్డుగా మారింది. విష్ణు మూర్తిని ప్రసన్నం చేసుకోగా వారికీ దారి కనిపించింది. ఈరెండు సంఘటనల తో అక్కడ విష్ణుమూర్తి వెలిసినట్లు కథనం..మరో కథనం ప్రకారం గరుడాద్రి అనే పర్వత రాజు మునులు చేసిన తపస్సుకి మెచ్చి స్వామివారు ఇక్కడ వెలిశారు.పర్వతరాజు ఒక రోజు రాత్రి విశ్రాంతి నిమిత్తం ఈ ప్రాంతానికి వస్తానని, చెప్పడంతో ఉపమాక పేరుతో పూజలు తపస్సు,దాన, పుణ్యాదిక కర్మలు ఫలప్రదాయం వంటివి ఆచరించారు. అక్కడికి వచ్చి వారు వెళ్లినట్లు స్థలపురాణం చెబుతుంది.అప్పటినుంచి ఈ కోనేటి పురం ఎంతో పవిత్రమైనదని తిరుమలలోని పాపనాశంతో తిరుమల నాథ స్వామి సమానమని పురాణాలు చెబుతున్నాయని ఆలయ చైర్మెన్ కల్లూరి వేంకటేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మెన్ దండు బిక్షం తెలిపారు.

కార్పొరేట్ ప్రయోజనాలు కాపాడేందుకు ఉపయోగపడే కేంద్ర బడ్జెట్

నవతెలంగాణ-క్లాక్‌టవర్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం అన్నారు. కేంద్ర బడ్జెట్ పై సీపీఐ(ఎం) కింద కమిటీ మేరకు ఆదివారం నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ దగ్గర నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థలోని పలు రంగాలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించడానికి ముకుమ్మడిగా నిరుద్యోగం వేతనాల కొంగుబాటు వంటి కారణాల వలన మెజార్టీ వర్గాల చేతుల్లో కొనుగోలు శక్తి కొరవడిన సమస్యలకు మూలకారణాన్ని పరిష్కరించడానికి బదులుగా ఖర్చులు తగ్గిస్తునే అధిక ఆదాయాలు కలిగిన తక్కువ మందికి పన్నుల్లో కోతలను ప్రకటించడం ద్వారా ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరచడానికి మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్లో ప్రయత్నించిందని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు ఎలాంటి ఎదుర్కేటాయించకుండా అన్యాయాన్ని చేసిందని ఆరోపించారు నల్లగొండ జిల్లాకు కాజీపేట మాచర్ల రైల్వే నిర్మాణం కోసం నిధులు ప్రకటించకుండా చేయడం సరైనది కాదని అన్నారు కేంద్ర బడ్జెట్ లో విద్య వైద్యం కు అతి తక్కువ నిధులు కేటాయించి పేదలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి పేదల ఉపాధిని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం సరికాదని అన్నారు పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ విస్తరించాలని పేదలు ఒకవైపు కోరుతుంటే ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని తగ్గించడానికి కుట్ర చేయడం సిగ్గుచేటన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు చర్యలు చేపట్టకుండా 100శాతం విదేశా ప్రత్యక్ష పెట్టుబడును కొన్ని సంస్థల్లో అనుమతించడం ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం పరచడమేనని ఉన్నారు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర బడ్జెట్లో నిధుల పెంపు కోసం జరిగే ప్రజా పోరాటాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, పట్టణ కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి,భూతం అరుణ, సలివొజు సైదాచారి, గౌరీదేవి మధుసూదన్, వెంకటయ్య, సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: పేద ప్రజల కడుపులోని కొట్టి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే విధంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టడం సిగ్గుచేటని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా బడ్జెట్ పత్రాలను తగలబెట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మిర్యాల భరత్, యాస రాణి శ్రీను,వేముల లింగస్వామి, యాట యాదయ్య, పగడాల కాంతయ్య, వంటేపాక రమేష్, ఎర్ర మహేందర్, యాట రాజు, గణేష్ తదితరులు ఉన్నారు.



చిట్యాల :కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కెటాయింపులలో తెలంగాణ రాష్ట్రాన్ని చిన్నచూపు చూస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను చిట్యాలలో ఆదివారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ,ఎన్ డీఏ పక్షాల రాష్ట్రాల ప్రభుత్వాలకు బడ్జెట్ కేటాయింపులో పెద్దపీట వేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు ఐతరాజు నర్సింహ,లడే రాములు, గుడిసె లక్ష్మినారాయణ,మాదరబోయిన వెంకన్న, ఐతరాజు యాదయ్య, వివిధ ప్రజాసంఘాల నాయకులు వీరమళ్ళ పార్వతమ్మ, ఏళ్ల మారయ్య, కిరణ్, చంద్రమౌళి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ ఆరోపించారు. ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం సరైనది కాదన్నారు. రాష్ట్రం నుండి ఎనిమిది మంది ఎంపీలు ఉన్న తెలంగాణకు బడ్జెట్లో తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కంటి తడుపు చర్యగా ఉద్యోగులకు ఆదాయపు పన్నులో కొంత వెసులుబాటు ఇచ్చి కార్పొరేట్లకు రాయితీలు సబ్సిడీలు కల్పించారని విమర్శించారు. పెరిగిన నిత్యవసర ధరల విషయం ప్రస్తావన చేయలేదని పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించకుండా ప్రజలకు మరోసారి మోసం చేశారని ధ్వజమెత్తారు. రైల్వే లైన్ల విషయంలో కూడా ఉమ్మడి నల్గొండ జిల్లాకు తీరని అన్యాయం జరిగిందన్నారు. మూసి ప్రక్షాళనను కనీసం నిధులు కేటాయించకపోవడం సరైనది కాదన్నారు. బీహార్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అక్కడి రాష్ట్రాన్ని మాత్రమే వరాలు ఇవ్వడం మోడీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని ధ్వజమెత్తారు. అన్ని వర్గాల ప్రజలు మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను అర్థం చేసుకొని ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణకు సరైన నిధులు తీసుకొచ్చేందుకు రాష్ట్రంలోని ఎనిమిది మంది ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ జిల్లా నాయకులు నుకల జగదీష్ చంద్ర రవి నాయక్, రేమిడల పరశురాములు, వినోద్ నాయక్, నాయకులు కోటిరెడ్డి కోడి రేక్క మల్లయ్య, రామ్ రెడ్డి కరిమున్నిసా బేగం, బంటు రామారావు, మట్టరెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల



తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి 71వ జన్మదిన వేడుకలు చిట్యాల మండల కేంద్రంలోని కనకదుర్గ దేవాలయ ఆవరణంలో గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో గుత్తా సుఖేందర్ రెడ్డి పేరు మీద ప్రత్యేక పూజలు చేయించి, ఆయన నిండు నూరేళు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.కేక్ కట్ చేసి, పులిహోర ప్రసాదాన్ని కార్యకర్తలకు, భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ మాజీ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కనకదుర్గ ఆలయ చైర్మెన్ మారగోని ఆంజనేయులు, కాంగ్రెస్ చిట్యాల పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పందిరి శ్రీనివాసులు, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు తెరుటుపల్లి హనుమంతు, పోలా పెద్దయ్య బండారు విశ్వనాథం, చిట్యాల మాజీ కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, కో ఆప్షన్ మాజీ సభ్యులు పాటి మాధవరెడ్డి, ఎస్‌కే ఇబ్రహీం నాయకులు పందిరి రమేష్, బొబ్బల రాంరెడ్డి, బూరుగు కృష్ణయ్య, రుద్రారపు లింగయ్య, రేముడాల యాదయ్య, రేముడాల మధు, కుక్కల బిక్షం, చిన్న పాక నాగరాజు, వేలిపల్లి సందీప్, జిట్ట మల్లేష్, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్ పాల్గొన్నారు.

ఇండియన్ ఒలంపిక్స్‌కి సెయింట్ జోసెఫ్ విద్యార్థులు

నవతెలంగాణ-నాగర్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీ సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు ఇండియన్ ఒలంపిక్స్‌కు ఎంపికైనట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత తెలిపారు. సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల్లో కూడా ప్రతిభ చూపిస్తూ తమ పాఠశాలకు గుర్తింపుని తెస్తున్నారు. సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు జే సుష్లవి రాజ్, ఎస్.కె రిజ్వాన లు గత రెండువారాలుగా మహబూబ్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన నెట్ బాల్ క్రీడాకారుల క్యాంపులో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఇండియన్ ఒలంపిక్స్‌కి ఎంపికైనట్లుగా సెయింట్ జోసెఫ్ హైస్కూల్ హెచ్ఎం సిస్టర్ లలిత తెలిపారు. ఫిబ్రవరి ఆరో తారీకు నుంచి 15వ తారీఖు వరకు ఉత్తరాఖండ్ లో జరిగే నెట్ బాల్ 38వ నేషనల్ గేమ్స్ (ఇండియన్ ఒలంపిక్స్) లో పాల్గొంటారని తెలిపారు. నేషనల్ గేమ్స్ కి సెలెక్ట్ అయిన జె సుష్లవీ రాజ్ ,ఎస్కే రిజ్వాన లను సెయింట్ జోసెఫ్ పాఠశాల హెచ్ఎం సిస్టర్ లలిత, సిస్టర్ మతీన, సిస్టర్ క్లారా, పాఠశాల పిఈటి కిరణ్ కుమార్, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ అధ్యాపక బృందం అభినందించారు.

వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన బడ్జెట్

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగానికి పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్లు ఉందని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రకటన చేస్తున్నారే తప్ప ఆచరణలో శూన్యమన్నారు. వ్యవసాయానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో ఈ బడ్జెట్లో తేలిపోయింది అన్నారు. గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్లో రూ.10వేల కోట్లు వ్యవసాయ రంగానికి తగ్గించారని ఎరువుల సబ్సిడీలో కూడా రూ.11వేల కోట్లు తగ్గించారని ఆరోపించారు. రైతన్నలు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు రాయితీలు సబ్సిడీలు ఇస్తూ అన్నదాతలను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. బడ్జెట్లో 25శాతం వడ్డీ చెల్లింపుకే సరిపోతుందని ఆరోపించారు. రైతుల బ్యాంకు అప్పులను మాఫీ చేయడంలో శ్రద్ధ చూపని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల బ్యాంకు అప్పులను ఎగ్గొట్టేందుకు అవకాశం కల్పించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని విమర్శించారు. సన్న చిన్న మధ్య తరగతి రైతులకు ఉపయోగపడే విధంగా యాంత్రికరణలో సబ్సిడీలు అందించే విధంగా బడ్జెట్ లో నిధులు కేటాయించి వ్యవసాయం రంగాన్ని ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు.

టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ ఎన్నిక

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణ టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మిర్యాలగూడ పట్టణ టూ వీలర్ మెకానిక్స్ అధ్యక్షుడిగా పందిరి రాంబాబుని మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జానకి రామ్, కోశాధికారిగా గోగు శ్రీనివాస్, గౌరవ సలహాదారుగా చున్ను వెంకన్న, ఉపాధ్యక్షులుగా సతీష్ రెడ్డి, ప్రశాంత్, క్రిష్టారెడ్డి, ప్రచార కార్యదర్శిగా కిషన్ కార్యదర్శులుగా ఎస్‌కె.జాని, రవి, ఎస్ కె.బషీర్, నాగయ్య, సుధాకర్, నాగార్జున కమిటీ సభ్యులుగా నాగాచారి, జనార్ధన్, పాండు, నరహరి, మనోజ్, కళ్యాణ్, మహేష్‌లను ఎన్నుకున్నారు. పవర్ జోన్ బ్యాటరీ డిస్ట్రిబ్యూటర్ రామకృష్ణ మెకానిక్‌లకు ఐడెంటిటీ కార్డులు, టీ షర్ట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా టూటౌన్ ఎస్సై రాంబాబు పందిరి రాంబాబును యూనియన్ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు పందిరి రాంబాబు మాట్లాడుతూ మెకానిక్ లందరూ ఐకమత్యంగా ఉండాలని, యూనియన్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుల్లి యాదయ్య తల్లి ముత్తమ్మ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ రూ.5వేలు, మాజీ ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్ రూ.5వేలు, అయితగోని యాదగిరి రూ.5వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరింగింది. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్ గౌడ్, రఘు, మౌలాలి, శివ, హుస్సేన్, నరసింహ, సతీష్, యాదయ్య, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంను సస్పెండ్ చేయాలి

- పాడైన ఆయిల్‌ను, మధ్యాహ్నం వండిన ఆహారంను పారబోసిన ఎస్ఎఫ్ఐ నాయకులు
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-దేవరకొండ



కంబాలపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్ఎంను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కంబాలపల్లి గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులు కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారని, కానీ ప్రభుత్వం నుండి వచ్చే విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను 100 మందికి బిల్లులు డ్రా చేస్తున్నటువంటి పరిస్థితి ఉందని ఆరోపించారు. అంటే ప్రభుత్వం నుండి వచ్చే వస్తువులు బట్టలు దుప్పట్లు నోటు పుస్తకాలు స్వెటర్లు బెడ్స్ మంచాలు ఇవన్నీ బహిరంగ మార్కెట్లో విక్రయానికి పెడుతున్నట్టు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. కనీసం 10 మంది విద్యార్థులకు కూడా నాణ్యమైన భోజన అందించకుండా ఉదయం వండిన అన్నం పప్పు సాంబార్‌ను మధ్యాహ్నం ,సాయంత్రం పెడుతున్నారన్నారు. ఇక్కడ విద్యార్థులకు అందించే కూరగాయలు గాని ఆయిల్ అత్యంత దుర్మార్గంగా పేరుకుపోయిన గడ్డలతో చాలా ఘోరంగా ఉన్నటువంటి పరిస్థితి పాఠశాలలో ఉందన్నారు. రాష్ట్రంలో గురుకులాలు సంక్షేమ హాస్టల్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవుతూ ఉంటే కనీసం ఇలాంటి నాశరకమైన వంట నూనెలు కూరగాయలు పెట్టడం వల్లనే ఇలా జరుగుతుందని. ఇంత జరుగుతున్న కంబాలపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. కంబాలపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలోపేద మధ్య తరగతి వెనుకబడిన గిరిజన విద్యార్థులకు కనీసం ప్రభుత్వం అందించే మేడం అందించకుండా వారానికి కేవలం రెండు గుడ్లు ఒక్క అరటిపండు మాత్రమే పెడుతూ విద్యార్థులకు స్నాక్స్, పల్లిపట్టి, ఏమి అందించని కంబాల పల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ ఆగడాలపై తక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ స్పందించి గిరిజన హెడ్మాస్టర్‌ను సస్పెండ్ చేయాలని పేద మధ్యతరగతి విద్యార్థుల తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్ ప్రవీణ్, కుమార్ పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు అనుకూల బడ్జెట్

- ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి

నవతెలంగాణ-నాంపల్లి



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశ ప్రవేశపెట్టిన రూ.50,65,345 కోట్ల బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూల బడ్జెట్ అని ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. అదివారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ, ప్రజాసంఘాల, ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాల ధ్వంసం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన బడ్జెట్ లో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు నిధుల కేటాయింపులో మొండి చేయి చూపారని విమర్శించారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద ఏడాదికి రూ.2 కోట్ల ఇండ్లను నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో అందుకు తగిన విధంగా నిధులు కేటాయించలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి తగినన్ని నిధులు కూడా లేవని విమర్శించారు నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఆయన ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పించడం సామాన్యులకు మొండి చేయించడం మోదీ లక్ష్యమని అన్నారు. ఇప్పటికైనా ఈ బడ్జెట్ ని మార్చి సవరన చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి కోరే లలిత, సిఐటియు మండల నాయకులు పల్లేటి హరికృష్ణ, ఎదుళ్ళ సునీత, సంజీవ, లక్ష్మయ్య, బిక్షమయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

2

నవతెలంగాణ

సూర్యాపేట

సోమవారం | ఫిబ్రవరి 03, 2025 | www.navatelangana.com

వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణంలోని తమ్మర సీతారామ ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొల్లూరి వీరస్వామి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అనంతరం తిరిగి హుజూర్నగర్ పలు శుభకార్యాలకు వెళ్లారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ డెలిగేట్ సభ్యులు లక్ష్మీనారాయణ రెడ్డి గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు కోదాడ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి బాల్ రెడ్డి సుందరి వెంకటేశ్వర్లు నాగిరెడ్డి నరేష్ తరులు పాల్గొన్నారు.

కోనోకార్పస్ చెట్ల తొలగింపు



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

శ్రీనివాసపురం గ్రామంలో గత ప్రభుత్వం కోనోకార్పస్ చెట్లను కోర్ల వెంబడి, స్కూల్స్ ప్రహరీల వెంబడి తెలంగాణ ప్రభుత్వం హరితహార కార్యక్రమం ద్వారా నాటించడం జరిగింది. పర్యావరణం దెబ్బతిని ఈ కోనోకార్పస్ మొక్కలు విషవాయులను వెదజల్లే మొక్కగా, వీటి మొక్క పుప్పొడి శ్వాసకోశ వ్యాధులకు క్యాన్సర్ లాంటి ప్రాణాంతకర వ్యాధులకు మూలం అని వీటిని నిషేధించారు. ఈ ప్రాణాంత చెట్లను పాఠశాలలో వున్న విద్యార్థులకు ఈ గాలి హానికరమని శ్రీనివాసాపురంలో కాంగ్రెస్ నాయకులు శ్రమ దానం ద్వారా ఈ చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మాడూరి నర్సింహాచారి, తంగెళ్ల గోపరాజు, కాంగ్రెస్ నాయకులు రచ్చా సంజీవ్ గాంధీ, గుంజ రామకృష్ణ, దగ్గుపాటి నాగరాజు, పోతబత్తిని శ్రీను, వడిగ నాగార్జున, తోడేటి సాయి, దగ్గుపాటి పెంటయ్య, జింకల గంగరాజు, వీరబాబు, కుక్కడపు వెంకటేష్ పాల్గొన్నారు.

పేదల వ్యతిరేక బడ్జెట్

- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

కేంద్ర బడ్జెట్ పేదలను నిండా ముంచిన బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షుడు పోనసబోయిన హుస్సేన్ విమర్శించారు. ఆదివారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలో బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కూలీలతో మాట్లాడుతూ అనంతరం నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన రూ.63 వేల కోట్లు మాత్రమే ఉన్నది. ఇంకా అదనంగా పెంచలేదు. సంవత్సరానికి 200 పని దినాలు పెంచుతూ రోజుకు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని దేశ వ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికి పట్టించుకున్న పాపాన పోలేదు. అలాగే పట్టణ ప్రాంతాలలో కూడా పేదలు పెరుగుతున్నారు. అందుకని పట్టణ ఉపాధిహామీ పథకాన్ని ప్రారంభించాలి అనేకసార్లు సూచించాము. కానీ ఆ ప్రస్తావనే లేదు. అంటే ఈ బడ్జెట్ ద్వారా ఉపాధిహామీ రంఆన్ని ఎంత చిన్నచూపు చూస్తుందో అర్థమైపోతుంది. భవిష్యత్తులో రద్దు చేయబోయే ప్రమాదం కూడా ఉందని అర్థం అవుతున్నది. రైతుల సమస్యలపైన కనీస మద్దతు ధర పైన డీల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా... రైతులకు కనీస మద్దతు ధర మర్చిపోయారు. అయినా ప్రధాని ఇది పేదల బడ్జెట్ అని చెప్పడం ఎంత మోసపూరితమైన కుట్ర అని అర్థమైతుంది. అంతేకాదు తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఏమీ చేస్తున్నారో... ఆత్మ విమర్శ చేసుకోవాలి.. మరి ఇది పేదల బడ్జెటఃు ఎట్లా అవుతుంది.. అని ప్రధానమంత్రి నిర్మల సీతారామన్ ప్రశ్నిస్తున్నాం అడుగుతున్నాం.. ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లే బడ్జెట్ లా ఉంది. విద్యా, వైద్యాన్ని విస్మరించారు. బీహార్‌కు సంబంధించిన బడ్జెట్‌లాగా ఉంది. ఎందుకంటే బీహార్ ఆంధ్రప్రదేశ్ మద్దతులో నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారు. కనుక ఈ బడ్జెట్ బీజేపీ రాజకీయ ప్రయోజనం కోసం పెట్టిన బడ్జెట్ అని విమర్శించారు. ఈ బడ్జెట్‌ను వ్యతిరేకించాలని ప్రజలకు ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల తేనె సీతారాములు, రైతు సంఘం నాయకులు షేక్ సైదా, వ్యవసాయ కూలీలు, తేనె లింగమ్మ, పోసనబోయిన గోవిందమ్మ, షేక్ బాల సైదులు, దుబా వెంకయ్య, చిలకమ్మ, వీరమ్మ, సైదమ్మ, కనుకదుర్గ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక బడ్జెట్: రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ

కోదాడటౌన్: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్పొరేట్ల అనుకూల రైతు వ్యతిరేక బడ్జెట్ అని 2025-26 బడ్జెట్లో వ్యవసాయ రంగంలో ఎరువులు సబ్సిడీ 4 వేల కోట్ల రూపాయలు, ఫసల్ భీమా కు3 వేల కోట్ల రూపాయల కోత పడింది ఫసల్ బీమా సబ్సిడీఎరువుల రేట్లు తగ్గింది విభజన హామీ ప్రకారం తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ అన్నారు. ఈరోజు నడిగూడెంలో విలేకరులతో బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయి అంటూ ప్రసంగం చేశారు కానీ దేశం లో మూడు, నాలుగు రాష్ట్రాల కు నిధులు కేటాయింపులు చేసి ఎక్కువ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తూ అన్యాయం చేశారు అని అన్నారు, విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రం కు ప్రత్యేక నిధులు కేటాయించాలని, వ్యవసాయ రంగంకు, ఉపాధి హామీ పథకం కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.

అరుణోదయ సాంస్కృతిక సమైక్య సంఘాల విలీన సభ

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



మండలములోని ఏపూరు గ్రామంలో ఆదివారం అరుణోదయ సాంస్కృతిక సమైక్య సంఘాల విలీన సభలను జయప్రదం చేయాలని అరుణోదయ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు మాట్లాడుతూ నక్సల్ బరి శ్రీకాకుళం గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల వెలువలో ఉస్మానియా కేంద్రంగా అరుణోదయ ఆవిర్భవించి రెండు తెలుగు రాష్ట్రాలలో భూమి ,కోసం, భుక్తి, కోసం పేద ప్రజల విముక్తి కై సాగిన ప్రతి పోరాటంలో సాంస్కృతిక కళారూపాలను ప్రదర్శిస్తూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మలిదశ తెలంగాణ పోరాటంలో అగ్ర భాగాన నిలిచి సకల జనుల సమ్మెకు పూర్తి మద్దతునిస్తూ అనేక తెలంగాణ పోరాట పాటలను ఆలపిస్తూ స్వరాష్ట్రం సాధించేంతవరకు కాలుకు గజ్జ కట్టి డప్పు సంకనేసి భుజాన గొంగడితో తెలంగాణ ఉమ్మడి పది జిల్లాలు తిరుగుతూ ఆడుతూ పాడుతూ ఈ క్రమంలోనే పోలీసు నిర్బంధాలను ఎదుర్కొని నిలబడి కలబడి రాష్ట్రం వచ్చేంతవరకు తెలంగాణ పోరాటంలో అగ్ర భాగాన నిలిచిందని, అరుణోదయ ఉస్మానియా క్యాంపస్‌లో ఆవిర్భవించినప్పటి నుండి విప్లవోద్యమంలో ఒరిగిన అమరవీరులను స్మరిస్తూ అనేక పాటలను పాడుతూ ప్రజల అదరాభిమానాలు చూరగొని శ్రమజీవుల పక్షాన నిలిచిందన్నారు. 2013 నుండి విడివిడి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈనెల 5వ తారీఖు సూర్యాపేటలో విలీనం కాబోతున్న రెండు అరుణోదయ సంస్థల విలీన సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు జిలేరు, మండల నాయకులు బత్తిని ఎల్లయ్య, రవి గోపాల్, ,మనసూర్ అలీ, కొరివి శ్రీశైలం, మున్నా సైదులు, అవిరే మల్లయ్యసరిత, దేవమ్మ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి సరఫరాపై ప్రత్యేక పరిశీలన కార్యక్రమం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

వచ్చే వేసవిలో నీటి సరఫరా అంతరాయాన్ని నివారించేందుకు మండలంలోని గ్రామాల్లో పది రోజుల ప్రత్యేక పరిశీలన కార్యక్రమం నిర్వహించినట్లు ఇరిగేషన్ ఏఈ రవికుమార్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ ఫిబ్రవరి 1నుండి 12 వరకు జరిగే నీటి సరఫరా పరిశీలన కార్యక్రమాలకు నీటి సరఫరా అనుబంధ శాఖల ఏఈలు, డీ ఈలు, ఎంపీడీవో, ఎంపిఓ పంచాయితి కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు. గ్రామాల్లో నీటి సరఫరాల్లో అంతరాయం ఉన్నట్లయితే ప్రత్యేక పరిశీలన కార్యక్రమాలలో పాల్గొన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

రజక సంఘం పట్టణ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణ రజక సంఘం కమిటీని ఆదివారం తిరుమలగిరిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పులిమామిడి సోమన్న, ఉపాధ్యక్షుడిగా ఆమనగంటి సత్యం, ప్రధాన కార్యదర్శిగా పులిమామిడి బిక్షం,కోశాధికారిగా పులిమామిడి పరుశురాం, గౌరవ అధ్యక్షునిగా పులిమామిడి మల్లయ్య,సలహాదారులుగా పులిమామిడి యాకయ్య కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పులిమామిడి సోమన్న మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘం సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, దీనికి సంఘ సభ్యులు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో మైనార్టీ సంక్షేమానికి మొండి చెయ్యి

ఆవాజ్ జిల్లాకార్యదర్శి షేక్ జహంగీర్

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి బడ్జెట్లో మొండిచెయ్యి చూపించిందని ఆవాజ్ జిల్లాకార్యదర్శి షేక్ జహంగీర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రూ.50 లక్షల కోట్ల బడ్జెట్లో మైనార్టీలకి కేవలం రూ.3,350 కోట్లు కేటాయించడం చాలా అన్యాయం అన్నారు. అందులో కూడా గతంలో కేటాయించిన వాటికంటే పెద్ద ఎత్తున కోతలు విధించారని విమర్శించారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌లో 700 కోట్ల రూపాయల కోత విధించారని తెలిపారు. ఒకవైపు వక్ఫ్ భూములను డిజిటలైజ్ చేస్తామని చెప్తూనే, రెండోవైపు వక్ఫ్ బడ్జెట్‌లో కోతలు విధించిందని పేర్కొన్నారు. మైనార్టీ విద్య బడ్జెట్లో 900 కోట్ల రూపాయల కోత విధించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ స్కీములకు సంబంధించిన బడ్జెట్లో 900 కోట్ల రూపాయల కోత విధించిందని పేర్కొన్నారు. అలాగే సామాజిక సేవలకు సంబంధించినటువంటి బడ్జెట్లో 1200 కోట్ల రూపాయల కోత విధించిందన్నారు. వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన స్కీములను ఒకే గొడుగు కింద అమలు చేసే అంబరిల్లా స్కీమ్స్ సంబంధించిన బడ్జెట్లో కూడా 1200 కోట్ల రూపాయల కోత విధించిందని విమర్శించారు. మైనార్టీ సంక్షేమ బడ్జెట్ చూసినప్పుడు కోతలు, తగ్గింపులే కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. మైనార్టీ సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష పాటిస్తున్నదని తెలిపారు. బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం వివక్షను ఆవాజ్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని పేర్కొన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో వివక్షను నిరసిస్తూ ఆందోళనలకు పిలుపు నిచ్చిందని తెలిపారు.

గుండెపోటుతో రామారావు మృతి

నవతెలంగాణ-మునగాల



మండల కేంద్రానికి చెందిన వామపక్ష భావాలు కలిగిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వక్కంతుల రామారావు(86) గుండెపోటుతో కోదాడలో మృతి చెందారు. ఆయన స్వగ్రామం గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామం ఉపాధ్యాయ వృత్తి భాగంగా ఆయన మునగాలలోనే స్థిరపడి పోయారు. ఉపాధ్యాయులుగా సుదీర్ఘ కాలం పాటు మునగాల మండలంలోనే పనిచేశారు. వామపక్ష బావాలు కలిగిన రామారావు ఉత్తమ ఉపాధ్యాయులుగా సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. సుమారు మూడన్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి అనేక మంది విద్యార్థుల భవిష్య త్తును తీర్చిదిద్దారు. రామారావు బౌ తికాయాన్ని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటే శ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. రామారావుది వామపక్ష భావజాలానికి చెందినకు టుంబమన్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రామారావు సోదరుడు సూర్యం ప్రత్యక్షంగా పాల్గొన్నారని గుర్తుచేశారు. కళలపట్ల ఆశక్తి కలిగిన రామారావు అనేక విప్లవాత్మక సామాజిక నాటకాలను ప్రదర్శించి నటించారని చెప్పారు. వారి కుటుంబానికి సానుభూ తి తెలిపారు.బౌతికాయాన్ని సందర్శించిన వారిలో రైతు సంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,దేవరం వెంకటరెడ్డి, మునగాల సింగిల్ విండో చై ర్మన్ కందిబండ సత్యనారాయణ, కొక్కిరేణి మాజీ సర్పంచ్ వక్కంతుల ప్రభాకర్, విశ్రాంత ఉపాధ్యాయులు వేదం రంగయ్య వున్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం



నవతెలంగాణ-మునగాల

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. ఆదివారం సంఘ కార్యాలయంలో జీపి ఎంప్లాయిస్ వర్కర్ల యూనియన్ మండల కమిటీ సమావేశం ఎల్ నాగార్జున అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని సూచించారు. జీవో నెంబర్ 51 సవరించాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు చెల్లించాలని కోరారు. ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పిఎఫ్, సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఎల్ నాగార్జున,ఎం వెంకన్న, ఎం.ముత్తయ్య, పరుశురాములు, రాజు, సీతారాములు, సైదులు, నాగరాజు, వీరయ్య, రఘు,టి. ముత్తయ్య, సాగర్ పాల్గొన్నారు.

ఏచర్ల ముత్యాలమ్మ ఆలయ బహిరంగ వేలం ముగింపు

నవతెలంగాణ-చివ్వెంల

మండల పరిధిలోని వల్లభాపురం ఆవాసం జగన్ నాయక్ తండాలో కొలువై ఉన్న ఏచర్ల ముత్యాలమ్మ దేవస్థానం బహిరంగ వేలం ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కొబ్బరికాయలు అమ్ముకునేందుకు చీదేళ్లకు చెందిన వరికల్లు శ్రీనివాస్ రూ. 70, 100 కు దక్కించుకున్నారు. తల నీలాల సేకరణ సుంకరి లక్ష్మీనారాయణ రూ. 28 వేలు, లడ్డు పులిహోర మిఠాయి యాట నాగరాజు రూ. 47 వేలకు బహిరంగ వేలంలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ నాగార్జున, గౌరవ అధ్యక్షులు మొగదాల లక్ష్మణ్ గౌడ్, తేజావత్ బాలాజీ, సింగారపు సైదులు, మర్రిపడగ సైదులు, మాధ గుర్వమ్మ వెంకటి, పల్లెటి సైదులు, రామకృష్ణ, కోటయ్య, లింగయ్య దేవా, జయరాజు, ఊషయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

11వ వార్డు కౌన్సిలర్ నరేశ్‌కు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి



కాంగ్రెస్ తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు మాజీ 11వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ ఎల్సోజు నరేష్ పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వారిని వార్డు ప్రజలు ఘనంగా సన్మానించారు. పలువురు మాట్లాడుతూ వార్డు కౌన్సిలర్ ఎల్సోజు నరేష్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ, వార్డుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ప్రజలకు ఇలాంటి ప్రజాప్రతినిధి ఉండాలని కొనియాడారు. ఈ సందర్భంగా ఎల్సొజు నరేష్ మాట్లాడుతూ నా గెలుపుకు కృషి చేసి ఇంతకాలం నాకు సలహాలు ఇస్తూ అండదండలుగా ఉన్న వార్డు ప్రజలను ఎప్పటికీ మరువలేనని,విరమణ అనేది పదవికే కానీ ప్రజాసేవకు కాదని అన్నారు.

పెండ్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-చింతలపాలెం



మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్ శీతరెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వదువరులను ఎమ్మెల్యే ఉత్తమ్ ప ద్మా వ తి రె డ్డి ఆశీర్వదించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు జెసిబి వెంకటరెడ్డి ఆరోగ్యం బాగా లేదన్న విషయం తెలుసుకున్న వెంటనే వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధరావత్ పద్మ జుమ్మిలాల్‌కు పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ తిరుమలగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీటీసీ ధరావత్ జుమ్మిలాల్ సతీమణి ధరావత్ పద్మ కొన్ని రోజులుగా గొంతు నొప్పితో అనారోగ్యంతో బాధపడుతుండగా హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో సర్జరీ చేయించుకున్నారు. ఆదివారం వారిని సూర్యాపేట జిల్లా యూత్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల యూత్ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్, బంజారా సంత్ సేవాలాల్ కమిటి అధ్యక్షులు బానోతు రాములు నాయక్, సిద్ధి సముద్రం గ్రామ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, సోమన్న తదితరులు పరామర్శించినారు.

31,264.06 ఎకరాలకు రైతు భరోసా



నవతెలంగాణ-మునగాల

మండలంలో 31,264.06 ఎకరాలకు రైతు భరోసా అందనుంది. మొత్తం భూమి 31,513.38 ఎకరాలు కాగా అందులో 242.18ఎకరాలు సాగు యోగ్యంలేని భూమి వుందని అధికారులు గుర్తించారు. సాగుకు యోగ్యంలేని భూములకు రైతు భరోసా అందించేది లేదని ప్రభుత్వం ప్రకటించింది. అలాంటి భూములను క్షేత్ర స్థాయిలో పరిశీ లించి రికార్డుల నుంచి తొలగించా లని అధికారులను ఆదేశించింది. ఈ మేరకు గత నెల డిశంబర్ లో గ్రామాల వారిగా సర్వే నిర్వహించి గ్రామ సభల్లో చదివి వినిపించారు మండలంలో 11రెవిన్యూ గ్రామా ల పరధిలో మొత్తం 31513.38 ఎకరాల భూములున్నాయి. ఆయా గ్రామాల వారిగా సాగు భూ ముల వివరాలను పరిశీలిస్తే ఆకు పాముల రెవిన్యూ పరధిలో మొ త్తం భూమి 3759.20ఎకరాలు కాగా ఇందులో సాగుకు యోగ్యం లేని భూమి 52.03ఎకరాలు పోగా మిగిలిన 3707.17ఎకరాలకు రైతు భరోసా అందుతుంది, ఇంకా బరాఖత్ గూడెంలో మొత్తం భూమి 2239.30 ఎకరాలు. సాగుకాని భూమి 1.35ఎకరాలు. మిగిలిన 2237.35 ఎకరాలకు భరోసా వర్తిస్తుంది. గణపవరంలో 1003.07 ఎకరాలు కాగా 8.19 ఎకరాలు సాగు కావటం లేదు.మిగిలిన 995.18 ఎకరాలకు రైతు భరోసా అందుతుంది. కలకోవలో మొత్తం 1925.14 ఎకరాలు కాగా యిందులో 2.28 ఎకరాలు సాగుకాని భూమిని మినహాయిస్తే 1922.26 ఎకరాలకు రైతుభరోసా వస్తుంది. కొక్కిరేణిలో మొత్తం 1715.34 ఎకరాలకు గాను 8.17ఎకరాలు తొలగించగా 1707.17 ఎకరాలకు భరోసా అందుతుంది. మాధవరంలో 1622.28 ఎకరాల భూమిలో 35.20 ఎకరాలు సాగుకు యోగ్యం కానిదిగా వుంది. మిగిలిన 1587.08 ఎకరాలకు రైతు భరోసా అందుతుంది. మునగాల రెవి న్యూలో మొత్తం 3889.09 ఎకరాల భూమి వుంది. ఇందులో 20.01 ఎకరాలు సాగు చేయని భూమిగా గుర్తించారు. మిగిలిన 3869.08 ఎకరాలకు భరోసా వర్తిస్తుంది, నేలమర్రిలో 3370.25 ఎకరాలు కాగా యిందులో 1.31 ఎకరాలుతొ లగిస్తే 3361.20 ఎకరాలకు భరోసా అందుతుంది. రేపాలలో మొత్తం భూమి 8111.03 ఎకరాలు కాగా యిందులో 23.31ఎకరాలు మినహాయిస్తే మిగిలిన 8087.12 ఎకరాలకు భరోసా రానుంది. ఎస్ఎం. పేటలో 1223.20 ఎకరాలకు గాను 86.22 ఎకరాలు సాగుకు యోగ్యం కాని భూమిగా గుర్తించారు. మిగిలిన 1136.38 ఎకరాలకు భరోసా అందనుంది. తాడువాయి రెవిన్యూలో మొత్తం 2650.18 ఎకరాలుంది. యిందులో 0.24 సెంట్లు తొలగిస్తే మిగిలిన 2649.34 ఎకరాలకు రైతు భరోసా అందనున్నట్లు సమాచారం.

బంటి కుటుంబానికి రక్షణ కల్పించాలి



- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

కులదురహంకార హత్యకు గురైన బంటి అలియాస్ కృష్ణ కుటుంబానికి ప్రభుత్వం అన్నీ రకాలుగా అండగా ఉండాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశర్లు డిమాండ్ చేశారు. బంటి హత్యకు నిరసనగా ఆదివారం స్థానిక రైతు బజార్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు కొవ్వొత్తులతో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్న వారినీ పరువు హత్యల పేరుతో హత్యలు చేయడం అన్యాయము అన్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి రక్షణ చట్టం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయలులు సుధాకర్, శ్రీను, దానేల్, శివ, లల్లి, దోశపాటి శ్రీను తదితరులు ఉన్నారు.

సీఎం మాదిగలకు ఇచ్చిన మాటను నిలుపుకోవాలి

- ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు



నవతెలంగాణ-కోదాడటౌన్

వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్షల డప్పులు, వేలగొంతుల మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో వర్గీకరణ సాధించుకొనుటకై మందకృష్ణ మాదిగ తలపెట్టిన మహాసభకు తమ మద్దతు తెలిపామని ప్రతి ఒక్క మాదిగ బిడ్డ సంకనా డప్పు వేసుకొని హైదరాబాదులో జరగబోయే సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం మేరకు తక్షణమే ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఇన్చార్జి బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, జిల్లా నాయకులు పిడమర్తి బాబురావు, కందుకూరి నాగేశ్వరరావు, బల్లె పంగు స్వామి, కుడుముల చిన్న వెంకయ్య, సంజీవ్ రావు, కొత్తపల్లి శ్రీను, లింగారావు, కుడుముల కళ్యాణ్, పంది వెంకటేశ్వర్లు, శ్రీను, శ్రావణ్,సోమపంగు శ్రీను, కర్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రుగొండలో అర్ధరాత్రి అఘోరీ హల్‌చల్

- గ్రామస్తులకు అఘోరికి మధ్య కొట్లాట
- క్షమాపణలు చెప్తే కానీ వెళ్లననీ తిష్ట వేసి గ్రామస్తులకు చెమటలు పట్టించిన వైనం

నవతెలంగాణ-చివ్వెంల

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా మారు మోగిపోతున్న అఘోరీ మాత తాను హిందూ మతాన్ని రక్షించడం కోసం..... సనాతన ధర్మం కోసం వచ్చానని చెప్పుకుంటూ అందరి దృష్టిని ఆకర్షించి సోషల్ మీడియాలో నయా ట్రెండ్‌గా ఉన్న అఘోరీ తాజాగా శనివారం అర్ధరాత్రి సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలం ఉద్రుగొండ గ్రామంలో హఠాత్తుగా ప్రత్యక్షమైంది. అర్ధరాత్రి ఆదివారం ఉదయం గ్రామస్తులకు, అఘోరీకి కొట్లాట చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం....ఉండ్రుగొండ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఒక వివాహ శుభాకార్యానికి హాజరై తిరిగి గ్రామానికి వెళు తుండగా జాతీయ రహదారి 65 ఉద్రుగొండ అర్చి వద్ద వారికీ అఘోరీ కనిపించింది. ఒక్కసారిగా అందరూ వాహనాలను పక్కకు ఆపి ఆమెను తిలకించి ఫోటోలు వీడియోలు తీస్తున్న సమయంలో ఇరువురు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.





దీంతో ఆగ్రహించిన అఘోరీ

కార్‌లో ఉన్న తల్వారు(కత్తి)ని తీసుకొని వారి వెంట పడింది. ఆగ్రహించిన గ్రామస్తులు పక్కనే ఉన్న కర్ర తీసుకొని ఆమెను కొట్టినట్టు సమాచారం. అలాగే తల్వార్(కత్తి)తో ఓ గ్రామస్తుడి కాలు మీద అగోరి కత్తి తిప్పి కొట్టడంతో ఏమి కాలేదు. పదును ఉన్న వైపు కొడితే కాలు తెగి పడేదని అన్నారు. దీంతో అక్కడి నుండి గ్రామస్తులు పారిపోయారు.

అర్ధరాత్రి కత్తితో గ్రామంలో హల్చల్..

ఉండ్రుగొండ గ్రామంలో అర్ధరాత్రి సమయంలో నాకు క్షమాపణలు చెప్తేనే ఈ గ్రామం నుంచి వెళ్తానని కత్తి తీసుకొని గ్రామంలోకి అగోరి ప్రవేశించింది. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఆ గ్రామంలోకి వెళ్లి అగోరి మాతకు నచ్చజెప్పి అర్ధరాత్రి మూడు గంటల సమయంలో అక్కడినుండి పంపించారు. అక్కడి నుండి వెళ్లిపోయిన అగోరి మాత ఎస్ హెచ్ 65 జాతీయ రహదారి ఖాసీంపేట అడ్డరోడ్డు విశ్రాంతి తీసుకోని వద్ద మళ్లీ ప్రత్యక్షమైంది. అక్కడున్న యువకులతో కూడా వాగ్వాదానికి దిగిందని స్థానికులు చెప్పారు.

ఆదివారం ఉదయం మళ్ళీ వీరంగం చేసిన అఘోరీ

ఖాసీంపేట నుండి ధర్మాకోల్ పరిశ్రమలోకి వెళ్ళింది. అక్కడినుంచి వల్లభపురం శివారులోని జగన్ నాయక్ తండాలో ఉన్న ఏచర్ల ముత్యాలమ్మ దేవాలయం పక్కన ఉన్న అమరావతి హోటల్ లో ఆగింది. అక్కడ స్థానిక యువకులు కొంతమంది సెల్ఫీ ఫోటో కోసం ప్రయత్నం చేయగా వారితో గొడవ పడింది. ఉండ్రుగొండ గ్రామంలో నాపై చేయి చేసుకున్న వారి ఇళ్లు ఎక్కడ ఉందో చెప్పాలని అక్కడ ఉన్న వారిని అడిగింది. ఎవరు చెప్పకపోవడంతో గ్రామంలోకి వెళ్లేందుకు ప్రయత్నం చేయగా చివ్వేంల మండల పోలీసులు ఆమెకు నచ్చజెప్పి విజయవాడకు పంపించడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

పోత్నక్ రోజా చిత్రపటం వద్ద నివాళులు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పొత్నక్ ప్రమోద్ సతీమణి రోజా అనారోగ్యంతో మృతి చెందింది.కాగా ఆదివారం భువనగిరి పట్టణంలోని వైఎస్ ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన శాంతి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పొత్నక్ రోజా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.పోత్నక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.



కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-వలిగొండ

ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆస్పత్రి, ఫినిక్స్ ఫౌండేషన్ నిర్వహించిన ఉచితకంటి వైద్య శిబిరాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ప్రారంభించారు శిబిరంలో 900మంది కంటి పరిక్షలు చేయించుకున్నారు.వారిలో 243 మందిని కంటి ఆస్పత్రి కొరకు హైదరాబాద్‌లోని శంకర కంటి ఆస్పత్రికి పంపించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, కుంభం కీర్తీ రెడ్డి,కుంభం శ్రీరాంరెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.



ఆయుర్వేదిక్ ఆస్పత్రి ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని రైల్వేస్టేషన్ ఎదురుగా డాక్టర్ ఖాన్ ఆయుష్మాన్ ఆయుర్వేదిక్ ఆస్పత్రిని, అనంతరం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ డెమోస్టిక్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం ప్రారంభించారు.



సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని మల్లారెడ్డిగూడెం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ చట్టం కింద రూ.10 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు నిర్మాణపనులకు ఆదివారం కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు.ఈకార్యక్రమంలో కరంటోతు శ్రీనునాయక్,డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,డీసీసీ కార్యదర్శులు నోముల మాధవరెడ్డి,ఏపూరి సతీష్,పానుగోతు బాలునాయక్,జినుకల మారయ్య,నర్రి ఐలయ్య,కర్తల సాయిలు, వీరమల్ల స్వామిగౌడ్, చల్లమల నరసింహారెడ్డి,ఐతరాజు రాములు,సిరిపంగి మార్కండేయులు,పందుల లింగస్వామి, పందులమహేష్,కొంపెల్లినాగరాజు,దోదఅంజిరెడ్డి,ఐతరాజు శ్రవణ్, సిరిపంగి రమేష్, సుమత,పంతంగి లింగస్వామి,కుమార్, సిరిపంగి మీనయ్య, ఏర్పుల లింగస్వామి, నర్రి నరేష్,గోపాల్,కుర్రి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సహృదయ అనాథాశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పరిధిలోని రాయగిరి సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో శనివారం సాయంత్రం కీర్తిశేషులు నంగునూరి శ్రీనివాసులు జ్ఞాపకార్థం వారి కుమారులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ కుమారులు నంగునూరి నర్సింహ,నంగునూరి లక్ష్మీనారాయణ, నంగునూరి వెంకటేష్,నంగునురి సుదర్శన్, నంగునూరి సత్యనారాయణ, మనుమరాలు, ,మనుమలు పాల్గొన్నారు.

పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పసునూరి సిసిర 5వ జన్మదిన సందర్భంగా వారి సహకారంతో శనివారం రాత్రి 10 గంటలకు భువనగిరి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ నుండి ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల వరకు బస్టాండ్, రైల్వే స్టేషన్,వివిధ ప్రాంతాలలో రోడ్డుపై పడుకునే పేద ప్రజలకు దుప్పట్లు అందించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ పట్టణ శాఖ చైర్మెన్‌వెల్లంకి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వికలాంగులకు, నిరాశరాయులకు వృద్దులకు తమ వంతు సహాయ సహకారాలు అందించి సేవా గుణం కలిగి ఉండాలని కోరారు.పేదలకు దుప్పట్లు అందిస్తున్న పసునూరి లింగారెడ్డికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు సి.చంద్రశేఖర్, తాళ్లపల్లిచంద్రశేఖర్, వి.భాస్కర్‌రెడ్డి, నర్సింగ్‌రావు,మల్లి, సుజావుద్దీన్ పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పద్మశాలి చేయూత సభ్యులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నరాల శోభ కుటుంబాన్ని ఆదివారం పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు చిక్క శ్రవణ్‌కుమార్, చింతకింది మురహరి, డాక్టర్.సి హెచ్.వెంకటయ్య,వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జెల రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు ,మెరుగు శ్రీధర్, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పారుపల్లిలో 2006-2007 సంవత్సర పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాని ఆదివారం పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు శిరీష, హరిశంకర్, ప్రకాష్, విద్యారాణి, గౌసుద్దిన్, కమలాకర్ ,శ్రీనివాస్ రామచందర్,రాంరెడ్డి, సుదర్శన్, మహిపాల్, సిద్దులు, చంద్రమౌళి, సహనాబేగం, విద్యార్థులు మోతుపల్లి నవీన్‌కుమార్, మోటిరాజు, కాలే మహేష్, సిద్ధి రాజు, చరణ్, భూపతి బాలరాజు, మంగ, బాలమణి, జ్యోతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

రెస్టారెంట్ దాబాహోటల్‌ను ప్రారంభించిన ప్రభుత్వవిప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య ఆలేరు పట్టణంలోని సాయిబాబా మందిరం దగ్గర శ్రీ రేణుకఎల్లమ్మ ఫ్యామిలీ రెస్టారెంట్, దాబాహోటళ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాలు మెరుపరచుకోవాలన్నారు. కొత్త విధానాలను అవలంబిస్తూ, అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, రెస్టారెంట్ దాబా నిర్వాహకులు, కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ పై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్య తీసుకోవాలంటూ ఫిర్యాదు

నవతెలంగాణ-రాజపేట

ప్రభుత్వ బీర్ల ఐలయ్యపై బీఆర్ఎస్ పార్టీ వారు, చానల్స్ వారు సోషల్ మీడియా ద్వారా చేసిన నిరాధార ఆరోపణలపై తీవ్రంగా ఖండిస్తూ ప్రచారం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని రాజపేట మండల కాంగ్రెస్ ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలఅధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మాట్లాడారు. రాజపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాడోత్ విటల్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్, గౌర బక్కయ్య, రావుల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-రామన్నపేట

సైబర్ నేరాలపట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని రామన్నపేట ఏఎస్సై సురేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. అపరిచిత వ్యక్తుల ద్వారా ఫోన్ వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అజిమడ్, లింగస్వామి, కృష్ణమూర్తి, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



అన్ని వర్గాల ప్రజలపై భారాలు

నవతెలంగాణ-భువనగిరి

కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 50, 65,345 లక్షలకోట్ల బడ్జెట్‌లో గ్రామీణ పేదలకు, కార్మికులకు, కర్షకులకు, వ్యవసాయ కూలీలకు, మహిళలకు, వృత్తిదారులకు, విద్యకు, వైద్యానికి, సంక్షేమానికి రాయితీలను తగ్గించి బడా కార్పొరేట్లకు రాయితీలను ఇచ్చిందని, ఈ మోడీ ప్రభుత్వ బడ్జెట్‌ను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్,తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం, రైతుసంఘం, సీఐటీయూ, ఐద్వా,గొర్ల మేకల పెంపకదారుల సంఘం, ఎస్ఎఫ్ఐ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శులు కొండమడుగు నర్సింహ, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బట్టుపల్లి అనురాధ, వనం రాజు, లావుడియా రాజు, వీర్లపల్లి ముత్యాలు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక భునగిరి పట్టణంలోని జగ్జీవన్‌రామ్



భూదాన్‌పోచంపల్లిలో..

చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ పత్రాలను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే అన్ని రంగాలకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ ప్రజల యొక్క జీవన విధానాన్ని దెబ్బతీసిందని విమర్శించారు. గ్రామీణ ఉపాధిహామీ పనికి గతేడాది కేటాయించిన రూ.86 వేల కోట్లను మాత్రమే బడ్జెట్‌లో చూపిందన్నారు. ఆహార భద్రతకు పెద్దఎత్తున కోత విధించిందన్నారు.గతేడాది బడ్జెట్‌లో రూ.2.75 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో 2.4 కోట్లకు కుదించిందన్నారు. ఇది దేశంలో ఉన్న 24 కోట్ల రేషన్‌కార్డుల లబ్దిదారులకు కోలుకోలేని దెబ్బ తగిలిందని ఆవేదన వెలిబుచ్చారు. యూరియా సబ్సిడీని గతబడ్జెట్‌లో రూ.1.19 లక్షల కోట్లు కేటాయించిన ప్రభుత్వం 1.18 లక్షల కోట్లకు కుదించిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్ల నిర్మాణం చేయడానికి గత బడ్జెట్‌లో రూ.54,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం రూ.32,486 కోట్లకు కుదించిందని, ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ కేటాయింపులు సంక్షేమ



ఆలేరులో..

విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్, సామాజిక పింఛన్లు, అంగన్వాడీ కేంద్రాలకు నిధుల కేటాయింపు వంటి వాటి ఊసే లేదన్నారు. గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరాకు గత బడ్జెట్‌లో రూ. 70 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈసారి రూ.67 వేల కోట్లకు కుదించిందన్నారు. మరో పక్క ప్రభుత్వ భూములు అమ్మకం ద్వారా రూ.10 లక్షల కోట్లను ఆదాయం సమకూర్చుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం ఆందోళన కలిగించే అంశమన్నారు.తక్షణమే ఈ ప్రతిపాదనలను వెనక్కి తీసుకొని, సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల బాధ్యులు దాసరి పాండు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నర్సింహ, మాయకృష్ణ, మద్దెపురం రాజు, పల్లెర్ల అంజయ్య, గందమల్ల మాతయ్య బోడభాగ్య, లావుడియా రాజు, కొండమడుగు నాగమణి, దయ్యాల మల్లేష్, మచ్చ భాస్కర్, వల్లబుదాసు రాంబాబు, ఎండి సలీం, రియాజ్, సాజిద్, సోహెల్ పాల్గొన్నారు.

అదేవిధంగా కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతకు ఉపాధి కల్పిస్తున్నట్లు పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎక్కడ కనిపించలేదని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. స్థానిక ప్రిన్స్ చౌరస్తాలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బడ్జెట్‌పై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె.రియాజ్, జిల్లా నాయకులు ఎండి సాజిద్, ఎండి.సోహెల్, హరీష్ కుమార్ పాల్గొన్నారు.

వలిగొండ: ఆర్ఎస్ఎస్ డైరెక్షన్‌లో అంబానీ, అదానీ తయారీ చేసిన ఈ బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి విమర్శించారు.కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ వలిగొండలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, ఐలూ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి వెంకట్‌రెడ్డి, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, మండల కమిటీ సభ్యులు బూడిద మణెమ్మ నాయకులు కొండూరు సత్తయ్యవేముల లక్ష్మయ్య, దొడ్డి యాదగిరి, మాడుగుల వెంకటేశం,పోలేపల్లి స్వామి,బూడిద సైదులు, తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మున్సిపల్ పట్టణ కేంద్రంలో నేతాజీ చౌరస్తా.బడ్జెట్



బీబీనగర్‌లో..

ప్రతులను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల, పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్,మండల కార్యదర్శి సభ్యులు మంచాల మధు,పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య,వడ్డేపల్లి యాదగిరి ,పోన్నమొని కృష్ణ,నాయకులు అలి తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ల కు అనుకూలంగా ఉందని ఇట్టి బడ్జెట్‌ను సర్వత్రా వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రరెడ్డి పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని ఆ పార్టీ ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి రోడ్డు కూడలి వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ ,నాయకులు కందాడి దేవేందర్‌రెడ్డి, ఓవల్ దాస్ సతీష్,నోముల ఎల్లారెడ్డి, మణికుమార్,నవీన్, సురేందర్, జంగయ్యస్వామి, భగత్, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన



చౌటుప్పల్‌లో..



భువనగిరిలో..



వలిగొండలో..

బడ్జెట్ కూడా కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగానే ఉన్నదని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి విమర్శించారు. మండలకేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు కేంద్ర ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన ప్రజావ్యతిరేక కేంద్ర బడ్జెట్ ప్రతులను సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు తమ్మడి రమేష్, కుర్రి సత్యనారాయణ, వరిమడ్ల శ్రీనివాస్,ఇక్కిరి బీరయ్య ఇక్కిరి సిద్దులు,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు, రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చే విధంగా లేదని, పేదలను ముంచి పెద్దలను పెంచే కేంద్ర బడ్జెట్ అని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య విమర్శించారు. స్థానిక సుభాష్ సెంటర్ లో సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులుకందుల హనుమంతు, మండల కమిటీసభ్యులు, బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, గాదె నరేందర్, పట్టణ శాఖా కార్యదర్శి మునికుంట్ల లెనిన్, నాయకులు బావండ్లపల్లి సత్యం,



రామన్నపేటలో...

జనపాల లక్ష్మణ్, పల్లె సత్యనారాయణ, కడారి రాములు, కుందూరు వెంకటేశం, గంజి అశోక్, రసాల రమేష్, తరిగొప్పుల వెంకటరెడ్డి, బకీరు చెన్నయ్య, గాదె ఎల్లయ్య, దోమలపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: ఈ ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదని సీపీఐ(ఎం) చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఆదివారం ఆ పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ ముందు జాతీయ రహదారిపై బడ్జెట్ పేపర్లను దహనం చేసి నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కమిటీ సభ్యులు బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, ఎమ్‌డి.ఖయ్యుమ్, భావండ్లపల్లి స్వామి, బోయ యాదయ్య, ఎర్ర ఊషయ్య, తొర్పునూరి మల్లేశం పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలుపుంచుకుందాం

నవతెలంగాణ-భువనగిరి

నల్గొండ -వరంగల్ -ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపరిచిన అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ యాదాద్రిభువనగిరి జిల్లా ఉపాధ్యాయ సంఘాల సంయుక్త జిల్లా స్థాయి సమావేశం భువనగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.సతీష్‌కుమార్ మాట్లాడారు.విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కావాలంటే నిజాయతీపరుడైనా, పోరాట పటిమ, ఉపాధ్యాయ, విద్యారంగ అంశాలపై మంచి అవగాహన కలిగిన అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.వెంకట్‌రెడ్డి, రాష్ట్ర సభ్యులు మిర్యాల దామోదర్, జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు, టాప్రా నాయకులు డి. బుచ్చి రెడ్డి,జిల్లా కార్యదర్సులు పి. వెంకట్‌రెడ్డి, మేరీ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.రామ కృష్టారెడ్డి, జిల్లా నాయకులు లింగయ్య,మజీద్ బాబా, ఎస్.పరమేశం, ఎం.అంజయ్య, జి.ప్రభాకర్, అనిత, ఎస్.ఎల్లయ్య పాల్గొన్నారు.



స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం పనిచేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని లింగోజి గూడెం గ్రామంలోని చీకోటి విజయలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో పార్టీ మున్సిపల్, మండల కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల, మున్సిపల్ అధ్యక్షు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూడల బిక్షంగౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పాలకుర్ల జంగయ్యగౌడ్, బందారపు లింగస్వామి, దాసోజు బిక్షమచారి, గడ్డం నర్సింహ, తిరుపతిరెడ్డి, శ్రీధర్‌బాబు, ముత్యాల భూపాల్‌రెడ్డి, రిక్కల సుధాకర్‌రెడ్డి, చినుకని మల్లేశం, గోశిక నీరజ, కైరంకొండ అశోక్, కడారి కల్పన, తడక సురేఖ, జయశ్రీ, భాస్కర్, కృష్ణ, ధనుంజయ, వంశీ, అయిలయ్య పాల్గొన్నారు.



చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీల అమలు చేయాలని కాంగ్రెస్ సర్కార్ను నిలదీయడానికి, ఫిబ్రవరి 20న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు,సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు మామిడాల బాల మల్లేష్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మామిడాల సోమయ్య పైసా రామదాస్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్ , మహేష్,మధు, క్రాంతి, నవీన్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మిత్రునికి అండగా నిలిచిన క్లాస్‌మేట్స్

నవతెలంగాణ-రామన్నపేట

చిన్ననాటి స్నేహితుడు సహ విద్యార్థి అయిన ఏలూరి కృష్ణయ్య (45) తీవ్ర అనారోగ్యంతో మంచానికి పరిమితమై ఇబ్బందులు పడుతుండడంతో మండలంలోని మునిపంపుల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992-1993 బ్యాచ్ కు చెందిన సహ విద్యార్థులు కిష్టయ్య పడుతున్న బాధను తెలుసుకొని ఆదివారం వివిధ ప్రాంతాలలో ఉన్న ఆయన తోటి స్నేహితులు కిష్టయ్య ఇంటికి వెళ్లి రూ.35 వేల నగదును, 125 కేజీల బియ్యంతో పాటు నెల రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. మేము ఉన్నాం అధైర్య పడద్దని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు మేకల దుర్గయ్య, గంటపాక ముత్యాలు, నోముల రమేష్, బూర్గు నరసింహ, చెరుకు శేఖర్, మామిళ్ల సత్యనారాయణ, ఉడతల శ్రీనివాసులు, ఎండి లతీఫ్, ఎండి సయ్యద్, గజ్జల రాము, మామిళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నేతాజీ సుభాష్ చంద్రబోస్, స్వామి వివేకానంద జయంతుల సందర్భంగా ఏబీవీపీ భువనగిరి శాఖ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు నిర్వహించారు. శనివారం పట్టణంలోని స్థానిక భువనగిరి జాగృతి కాలేజీలో ఇంటర్ విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్‌రెడ్డి హాజరై, పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని వారు అన్నారు, విద్యార్థులందరూ కూడా డ్రగ్స్, బెట్టింగ్ యాప్స్‌కి దూరంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ, యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ జూపల్లి దీపిక, నగర కార్యదర్శి గద్ద నితిన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరవింద్, హర్షవర్ధన్, అభి, మని, సాయి పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని పటేల్‌గూడెం గ్రామం మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, బావ, సోదరి బెజాడి వెంకటేష్, లక్ష్మీ ల కూతురు ఉమారాణి వివాహం పండ సత్తయ్య మౌనికల కొడుకు మనోహర్‌తో ఆదివారం జరగక నూతన వధూవరులను రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అక్షింతలతో ఆశీర్వదించారు.వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతిపై యాదగిరి బదిలీ

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా చక్కగా విధులు నిర్వర్తించిన యాదగిరి నాయబ్ తహసీల్దార్‌గా ప్రమోషన్‌పై సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం యాదగిరిని తహసీల్దార్ దామోదర్, ఇతర కార్యాలయ ఉద్యోగులు, జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో ఆదివారం ఇటీవల అనారోగ్యంతో మరణించిన బొడ్డునర్సయ్య కుటుంబాన్ని, గ్రామానికి చెందిన బి. జ్ఞానేందర్ పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, శేఖర్,కృష్ణ, ఉపేందర్, వెంకటేష్, సంపత్, రమేష్, గోవిందు, మల్లేష్, సాయిరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఘనంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ఆదివారం పోచమ్మతల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. బోనాల పండుగకు విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్తులు బీర్ల అయిలయ్య శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్ గౌడ్, పాండవుల సత్య ప్రకాష్, యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రను సన్మానించిన పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

డా. లింగంపల్లి రామచంద్ర 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రామచంద్రామృతం 'అభినందన సంచిక ఆవిష్కరణ లో 2003-04 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రామ చంద్ర దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీని వాస్, ఎం. సంతోష్, ఎన్. నర్సింహ పాల్గొన్నారు.



చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలకు సకల సౌకర్యాలు

- నగరోత్సవం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వేముల వీరేశం
- అలరించిన.. కోలాట బృందం. ప్రదర్శన

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి చెరువు చెరువు గట్టు దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం సకల సౌకర్యాలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎస్ పి శరత్చంద్ర పవర్ సారథ్యంలో ఏర్పాటు చేసినట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు . చెరువుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నల్లగొండ పట్టణంలోని రామాలయం నుంచి ప్రారంభమైన నగర ఉత్సవాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలకు అంతర్ రాష్ట్రాల నుంచి సుమారు 5 లక్షల వరకు భక్తులు విచ్చేసి దర్శనం చేసుకుంటారని వారికోసం దేవాదాయ శాఖ జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకుందన్నారు. నాలుగో తేదీ ఉదయం గణపతి పూజతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సారథ్యంలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. బుధవారం తెల్లవారుజామున స్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరగనున్నదని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుమతి. ఆలయ



పరిరక్షకులు తిరుపతిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ చిట్యాల మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ ఐత రాజు యాదయ్య, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,ఆలయ ఉద్యోగులు, శ్రీనివాస్‌రెడ్డి, గద్దర్ నర్సిరెడ్డి,సట్టు సత్తయ్య కాంగ్రెస్ నాయకులు, బండ సాగర్‌రెడ్డి, జీరి పోతుల భరత్, శేఖర్, సైదులుసాగర్ల సైదులు, నరసింహారెడ్డి, గడుసు శశిధర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విద్యుత్ కాంతులతో పట్టణంలో నగరోత్సవం

చెరువుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రథమ ఘట్టం అయిన నగర ఉత్సవం నల్లగొండ పట్టణంలో వైభవంగా ప్రారంభమైంది. ప్రత్యేకంగా అలంకరించిన విద్యుత్ కాంతులతో, డప్పు వాయిద్యాలతో, డిజె సౌండ్ లతో, ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా స్వామివారిని అలంకరించిన వాహనాన్ని పురవీధుల్లో ఊరేగించారు.

అలరించిన.. కోలాట బృందం. ప్రదర్శన

నల్లగొండ పట్టణంలో ప్రారంభమైన నగరోత్సవ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి కోలాటం బృందాలు, శివ భక్తులు, వందలాదిగా పాల్గొని కోలాటం నృత్యాలు వేశారు. శివ భక్తులు ప్రత్యేకంగా చిడ తలు బృందాలునృత్యాలు ప్రదర్శించారు.



రామన్నపేట పట్టణ కేంద్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణ కేంద్రంలో నెలకొన్న ప్రజా సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో పార్టీ పట్టణ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండల కేంద్రంలో పలు వార్డుల్లో అనేక సమస్యలు తీష్ట వేసినా పంచాయతీ అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. పద్మశాలి కాలనీలో మిషన్ భగీరథ వాటర్ రాక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, అనేక వార్డుల్లో పారిశుధ్యం, డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు.ఫలితంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, పందులు, కుక్కలు, కోతుల బెడద తీవ్రంగా ఉందన్నారు.స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షణ కొరవడిందని విమర్శించారు.రామన్నపేట మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో పంచాయతీరాజ్ పరిధిలో ఉండే లింక్ రోడ్లు గుంతల మయంగా మారి ప్రయాణాలు ఇబ్బందిగా మారాయని, వెంటనే బీటీ రోడ్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో రామన్నన్నపేట పట్టణ కేంద్రంలో రేపటినుండి వార్డుల పరిశీలన చేసి సమస్యలు అధ్యయనం చేసి ప్రజలను సమీకరించి, ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్, గోరిగె సోములు, పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ నాయకులు పల్లె సత్యనారాయణ, బావండ్లపల్లి సత్యం, రాసాల రమేష్, కుందూరు వెంకటేష్, గంజి అశోక్, తరిగొప్పుల వెంకటరెడ్డ, చెన్నయ్య, కడారి రాములు తదితరులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మికతతో ప్రశాంతత

నవతెలంగాణ-కేతేపల్లి

ఆధ్యాత్మికతతో ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుత్తా మంజుల అన్నారు. ఆదివారం మండలంలోని కొప్పోలు గ్రామంలో నిర్వహించినటువంటి శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కల్యాణమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల పుష్ప మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో కలిగి ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, డీసీఎంఎస్ చైర్మెన్ బోళ్ల వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్‌రెడ్డి,ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, కాంగ్రెస్ నాయకులు గుత్తా మాధవరెడ్డి, దుర్గం కాంతయ్య,మాజీ వార్డు సభ్యులు దొరెపెల్లి శ్రీరాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు కప్పల సైదులు, ఎన్.కేశవరెడ్డి, దుర్గం వెంకన్న, డి.తిరుమలయ్య, నిమ్మకంటిశ్రీను, కప్పల లక్ష్మయ్య పాల్గొన్నారు.

కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు నిధుల కేటాయింపులో వివక్ష

నవతెలంగాణ-భువనగిరి

కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంలో వివక్షత నీళ్లు నిధులు నియామకలతో తెచ్చుకున్న తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంలో వివక్షత చూపుతున్నారని భువనగిరి ఎంపీ చామలకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.2014లో నుంచి కూడా బిజెపి అధికారంలో ఉండిగా రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండి కేసీఆర్ నియంత పోకడతో నరేంద్రమోడీకి ఏనాడు ప్రోటోకాల్ ప్రకారం ప్రధానమంత్రిని స్వీకరించలేదన్నారు. మ్యాచింగ్ గ్రాంట్స్ 40 శాతం తెలంగాణ పెడితే 60 కేంద్రం ఇవ్వాల్సిన వాటాలో మనకు ఎంత ఇచ్చారని ప్రశ్నించారు. మన రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలకు, పేరుకే మున్సిపాలిటీలుగా మార్చుకున్నం కానీ కేంద్రం నుండి ఎలాంటి గ్రాంట్స్ మంజూరు చేయ లేదన్నారు.పదేండ్ల నుండి కేసీఆర్‌కు మోడీకి సఖ్యత లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాసంక్షేమం దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వంతో అనేకసార్లు నిధుల మంజూరు కొరకు విశ్రమించని ప్రయత్నం చేశారన్నారు.గుజరాత్ మోడల్‌గా చేసుకున్నారు.రాజకీయాలకతీతంగా రేవంత్‌రెడ్డి అడిగితే ఇపుడు బడ్జెట్‌లో తెలంగాణకు చోటు కల్పించలేదన్నారు. విభజన హామీలు కూడా అమలు చేయలేదన్నారు.చిన్న రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రం నుండి 5 పర్సెంట్ జీడీపీ వరకు వచ్చిన కూడా కేంద్రం నుండి రావాల్సిన నిధులు రా లేదన్నారు. కేంద్రానికి ఢిల్లీ బీహార్ ఎన్నికలు కనిపిస్తునాయి తప్ప మిగతా రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రం కనిపించడం లేదన్నారు. లక్ష అరవై మూడు కోట్లు తెలంగాణ అభివృద్ధి కోసం అడిగిన నిధులు కేటాయించలేదన్నారు. మూసి ప్రక్షాళన కోసం అడిగిన ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం శోచనీయమన్నారు. ఉరికే ఢిల్లీకి కాంగ్రెస్ మంత్రులు వెళ్తుంటారు అని కేటీఆర్ మాట్లాడుతున్నారు నిధుల కోసం అభివృద్ధి కోసం వెళ్తున్నారని అర్థం కాకపోవడం ఆయన విజ్ఞతకే నిదర్శనమన్నారు. తెలంగాణకు అన్యాయం జరిగిందని కోడైకొస్తున్న బిజెపి ఎంపీలకు అర్థం అవ్వట్లేదన్నారు. ఇతర రాష్ట్రాల పై ఉన్న ప్రేమ మోదీకి ముచ్చట గా మూడో సారి గెలిచిన తెలంగాణకు అన్యాయం చేశారన్నారు. తెలంగాణకు రూ.50 కోట్ల లక్షల నిధులలో బీజేపీ ఎంపీలు ఎంత తీసుకొస్తారో తెలియజే యాలన్నారు. మనకు రావాల్సిన నిధులను డాక్యుమెంట్ లో విడుదల చేస్తామన్నారు. రైతు రుణ మాఫీ చేసాం ఇంకా ప్రజల కోసం అనేక విధాలుగా ప్రజలకు మేము అండగా ఉంటమన్నారు.

కేంద్రం నుండి రావాల్సిన నిధులను బీజేపీ ఎంపీలు అడాగాల్సిన,ప్రశ్నించాల్సిన అవసరం ఉందమన్నారు.

ఆత్మీయతను పంచుకునే ఒక గొప్ప వేడుక ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-మునుగోడు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య గత ఆత్మీయతను పంచుకునే ఒక గొప్ప వేడుక అని విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు కుకునూరు రంగారెడ్డి అన్నారు . ఆదివారం మండలంలోని కొంపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999- 2000 పదో తరగతి పూర్తితి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు . తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులతోనే తిరిగి పాఠాలు బోధింపజేసుకుని అనుభూతిని పొందారు.25 ఏళ్ల కిందట పదవ తరగతి పూర్తి చేసి వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారంతా తిరిగి కొంపెల్లి పాఠశాలను సందర్శించి ఎంతో ఆనందంగా గడిపారు.తాము చదివిన పాఠశాలను, పాఠశాల గదులను సందర్శించి సందడి చేశారు. ఆ రోజుల్లో తాము కూర్చున్న బెంచీలలో కూర్చొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆత్మీయ సమ్మేళనకు హాజరైన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ముచర్ల శ్రీనివాస్ , సోమవరపు రాములు, దేవరశెట్టి జనార్దన్ , రామ సహాయం అశోక్‌రెడ్డి , అటెండర్ రాములు హాజరయ్యారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆ రోజులలో విద్యార్థులు చాలా క్రమశిక్షణగా ఉండేవారని, వారికి చదువు చెప్పడంలో మంచి అనుభూతి పొందేవారమని అన్నారు. తాము చదువు చెప్పిన విద్యార్థులు ఎదిగి ఉన్నత స్థానాల్లో స్థిరపడితే మొట్టమొదటిగా తామే సంతోషపడతామని, ఈ విధంగా కొంపల్లి పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. సరైన సదుపాయాలు లేని రోజులలో కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కష్టపడి చదివారన్నారు. కానీ ఇప్పటి విద్యార్థులు చాలా సెన్సిటివ్‌గా తయారయ్యారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు రూ. 50 వేల విలువైన అవసరమైన వస్తువులను అందిస్తామని పూర్వ విద్యార్థులు ప్రకటించారు.

కేంద్ర బడ్జెట్‌లో దళితుల అన్యాయమే

- కేటాయింపులకు ఖర్చులకు మధ్య వ్యత్యాసం
- దేశ వ్యాప్త సబ్ ప్లాన్ అమలు చేయాలి
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఔ2025-2026 ఆర్థిక సంవత్సరంలో 50,65,345రూ. లతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. అంకెల్లో తప్ప ఆచరణలో దళితుల అభివృద్ధికి చేసింది శూన్యమేనని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున విమర్శించారు. ఆదివారం నల్గొండ దొడ్డి కొమురయ్య భవనం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. దేశంలో 20 కోట్ల జనాభా కలిగిన దళితులకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరగలేదన్నారు. కేంద్ర బీజేపీ సర్కార్ గత పదేళ్లుగా కాగితాల్లో అంకెలను పెంచుతూ వాటి ఖర్చులో తుంచుతూ దళితులకు అన్యాయమే చేస్తుందని ఆయన విమర్శించారు.20 శాతం జనాభా కలిగిన దళితులకు 16 శాతం మాత్రమే బడ్జెట్లో కేటాయింపులు జరిగాయన్నారు. స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ కింద 1,68,478 కోట్లరూ.లు సంక్షేమ బడ్జెట్‌లో 13,611 కోట్ల రూ. లు కేటాయించగా అంబరిల్లా బడ్జెట్లో 9400 కోట్లు కేటాయించారని చెప్పారు మొత్తం బడ్జెట్ లో సుమారు 8వేల కోట్ల రూ. లు రివైజ్ చేశారని దీనివల్ల దళితులకు అన్యాయం జరిగిందన్నారు. 2024 -25 బడ్జెట్లో 1,65,597.70 కోట్ల రూపాయల కేటాయించి ఇప్పుడు ప్రస్తుతం 2025 -26 బడ్జెట్లో కేవలం 3000 కోట్ల రూపాయలు మాత్రమే పెంచారని చెప్పారు .అది కూడా జనాభా దామాషా ప్రకారం పెంచలేదన్నారు దళితుల బడ్జెట్ను అంబ్రరిల్లా స్కీం ప్రకారంగా 102 శాఖల ద్వారా ఖర్చు చేస్తున్నారని మొత్తం బడ్జెట్ ను ప్రతి రాష్ట్రానికి ఒక నోడల్ అధికారిని కేటాయించి బడ్జెట్ అంతా ఒకచోట పూల్ చేసి కేవలం దళితుల సంక్షేమం కోసమే వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసమే ఖర్చు చేయాలన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా దళితుల బడ్జెట్ ను దళితేతరులకు ఖర్చుపెట్టిందన్నారు. రోడ్లు భవనాలు పార్కులు వీటన్నిటి అభివృద్ధి కోసం దళితుల బడ్జెట్ను ఖర్చు పెట్టారనివిమర్శించారు దళితుల విద్యా, వైద్యం, ఉపాధి మంచినీటి సౌకర్యం, రహదారుల సౌకర్యం, విద్యుత్ దీపాల సౌకర్యం కోసం దళితుల బడ్జెట్ ను ఖర్చు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయకపోవడం వల్ల దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించబడటం లేదన్నారు. దళితులు నేటికీ అక్షరాస్యతలో 64% దగ్గరే ఆగిపోయారని వారి అక్షరాస్యత అభివృద్ధి కోసం చేసింది శూన్యం అన్నారు తెలంగాణ రాష్ట్రంలో దళిత మహిళలు 30 శాతం అక్షరాస్యతే కలిగి ఉన్నారని చెప్పారు గ్రామీణ ప్రాంతాలలో కనీస ప్రాథమిక సౌకర్యాలకు నోచుకోకుండా ఇల్లు ఉపాది కి నోచుకోవడం లేదన్నారు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను అంకెల్లో పెంచుతూ వాటిని ఖర్చు చేయడంలో ఘోరంగా విఫలమవుతుందన్నారు మొత్తం దశాబ్దకాలంలో కేంద్ర బీజేపీ సర్కార్ దళితుల కోసం కేటాయించిన బడ్జెట్ ఖర్చు చేసిన నిధులు దళితుల సంక్షేమానికి జరిగిన ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్వేత పత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని నీర్నెముల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చిప్పలపల్లి రాములమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి రాములమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబసభ్యులను పరామర్శించడంతో పాటు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, గ్రామ అధ్యక్షులు చిప్పలపల్లి ఉపేందర్, చిప్పలపల్లి కుమార్, నోముల విష్ణు, నోముల కృష్ణ, నోముల నర్సింహా, ముత్యాల శివ, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

లింగంపల్లి రామచంద్రన్ స్ఫూర్తిగా తీసుకొని యువకవులు ముందుకు రావాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రముఖ కవి రచయిత లింగంపల్లి రామచంద్రన్ స్ఫూర్తిగా తీసుకొని యువకులు, కవులుగా కళాకారులుగా ముందుకు రావాలని, రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం ఏఎస్ఆర్ గార్డెన్‌లో లింగంపల్లి రామచంద్ర సన్మానసభకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డాక్టర్ లింగంపల్లి రామచంద్ర 80 వసంతాలు పూర్తి చేసిన సందర్భంగా పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ లింగంపల్లి రామచంద్రను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కవిత్వాలతో ఎంతోమందిని కవిత్వాల వైపు మళ్ళించిన ఆయన కి ఎవరు సాటి రారన్నారు. కవిత్వాల గొప్పతనాన్ని వివరించారు. డాక్టర్ లింగంపల్లి రామచంద్ర నిండు నూరేళ్లు జీవించి మరి ఎంతో మంది యువకులకు తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఆలేరు మాజీ ప్రభుత్వ విఫ్ సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ లింగంపల్లి సమాజంలో స్వార్థం లేని వ్యక్తి అని కొడియాడారు. సమాజంలో నిజంగా స్వార్థం లేని వాళ్ళు అంటే కవులు కళాకారులని కొనియాడుతూ, డాక్టర్ లింగంపల్లి రామచంద్రంతో



వారికి ఉన్న సన్నిహిత్యాన్ని తెలియజేస్తూ యాదగిరిగుట్టలో 2003 నిర్వహించిన ఒక కవి సమ్మేళనంలో తనకు పరిచయం అయ్యాడని, అదే విధంగా డాక్టర్ లింగంపల్లి రామచంద్రం రాసిన ఒక పుస్తకం తన చేత ఆవిష్కృతం కావడం తన పూర్వజన్మ సుకృతం అని తెలియజేశారు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్ మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాటం చేసిన వాళ్ళల్లో కవులు కళాకారులు తమ కవిత్వాలతో పాటలతో తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పి తమ పాత్రను పోషించారన్నారు.లింగంపల్లి రామచంద్రయ్య రచనల గురించి వివరిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు, వివిధ శాఖల్లో పనిచేస్తున్న పూర్వ విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

బ్లాక్ మెయిలింగ్.. !

- పోలీసుల అదుపులో నకిలి విలేకరుల ముఠా
- సీఐను వేధించి అక్రమ వసూళ్లు
- ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన సీఐ కుటుంబం
- సోషల్ మీడియా వేదికగా హల్‌చల్

నవతెలంగాణ-మిర్యాలగూడ

అవినీతి, ఆరోపణలు ఉన్నాయని పోలీసు సీఐ స్థాయి అధికారిని బ్లాక్ మెయిల్ చేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నకిలి విలేకరుల ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబుపై గత కొన్ని రోజులుగా అవినీతి, అక్రమాల పేరిట ఓ పీడీఎఫ్ పేపర్‌లో కథనాలు రాస్తూ బ్లాక్ మెయిల్‌కు పాల్పడినట్లు సమాచారం. కథనాలను ఆపాలంటే రూ.5లక్షలు ఇవ్వాలని బెదిరించగా వారి ఆగడాలను భరించలేక ఆ పోలీసు అధికారి తన మిత్రుడు ద్వారా రూ.1.10 లక్షలు ముట్టచెప్పినట్లు సమాచారం. మిగిలిన రూ.4లక్షలు కూడా ఇవ్వాలని ఒత్తిడి తేవడంతో అంత ఇచ్చుకోలేనని నచ్చజెప్పినా వినకపోవడంతో సీఐ మనోవేదనకు గురై కుటుంబం ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించినట్లు సమాచారం. బాధిత అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న నకిలి విలేకరుల ముఠాను అదుపులోకి తీసుకోని విచారిస్తున్నట్లు సమాచారం. వీరిపై నాలుగు కేసులు నమోదు చేయగా వీరి బారిన పడిన బాధితులు ఇంకా వెలుగులోకి వస్తున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ వ్యవహారం సోషల్ మీడియా వేదికగా చక్కర్లు కొడుతుంది.

నకిలి విలేకరుల అంతులేని ఆగడాలు..

నకిలి విలేకరుల ఆగడాలు అంతులేకుండా పోతున్నాయి. పీడీఎఫ్ పేపర్లు, యాట్యూబ్ ఛానెళ్ల పేరిట ఐడీ కార్డు ద్వారా సమాజంలో విలేకరులుగా చలామణి అవుతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఎక్కడ సమావేశాలు, ప్రారంభోత్సవాలు, కార్యక్రమాలు జరిగినా విలేకరులమంటూ గద్దల్లా వాలిపోయి



కార్యక్రమాలను కవర్ చేస్తున్నామనే పేరుతో బలవంతపు వసూళు చేస్తున్నారు. ఇచ్చేంతవరకు వదిలిపెట్టడం లేదు. ఇక్కడ అక్కడ అని కాకుండా ఉమ్మడి జిల్లాలో ఎక్కడికి వెళ్లినా తాము విలేకరులంటా ప్రతిచోటా గుర్తింపు కార్డులు చూపించి బెదిరింపులకు పాల్పడిన సంఘటనలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను బెదిరిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా తమ గుర్తింపు కార్డులను ప్రచారం చేసుకోని చలామణి అవుతూ అన్ని అసాంఘీక కార్యక్రమాల్లో, అక్రమ వ్యాపారాల్లో వసూళ్లకు పాల్పడుతున్నారు. విలేకరుల ఆగడాలపై అక్రమ వ్యాపారులను పట్టుకున్న సందర్భంలో వారి కాల్‌డేటా ఆధారంగా నకిలి విలేకరులు డబ్బుల విషయంలో లాలూచి పడడంతోపాటు ఆ వ్యాపారాలకు ముందస్తుగా ఎస్కార్ట్‌గా వ్యవహరిస్తూ ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నారు. వీటిపై పోలీసులకు కూడా సమాచారం ఉన్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కించడం వెనుక అనుమానాలు కలుగుతున్నాయి. ఇదే అదునుగా భావించిన నకిలి విలేకరుల తమ ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. ఇప్పటికైనా పోలీసు శాఖ ఇలాటి వారిపై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోని వీరి ఆగడాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

మున్సిపల్ మాజీ చైర్మెన్ పుట్టినరోజు వేడుకలు

- పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కటింగ్
- బుర్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాప్ కార్యాలయంలో ఆదివారం నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్,



మహిళా కాంగ్రెస్, శ్రేయోభిలాషుల మధ్య బుర్రి శ్రీనివాస్‌రెడ్డి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకూరి రమేష్, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్లు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలంతా బుర్రికి పూలబొకేలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు ఆధ్వర్యంలో గజమాలతో బుర్రిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఆయన నివాసం వద్ద కూడా పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, బంధువులు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

బుర్రి శ్రీనివాస్ రెడ్డికి కలిసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపేందుకు పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలి రావడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంతో పాటు బుర్రి శ్రీనివాస్‌రెడ్డి నివాసం సందడిగా మారింది.

శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు బుర్రి యాదయ్య, గడిగ శ్రీనివాస్, జూలకంటి ధనలక్ష్మి శ్రీనివాస్, దుబ్బ రూప అశోక్ సుందర్, ప్రదీప్ నాయక్, చిన్నాల అలివేలు జానయ్య, ఆలకుంట్ల నాగరత్నం రాజు, ఖయ్యూం బెగ్, వంగాల అనిల్ రెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, సమద్, ఖలీల్, బుజ్జ నాగరాజు, ఇబ్రహీం, అమీర్, బోగరి ఆనంద్, ఆలకుంట్ల మోహన్ బాబు, సాయి, జేరిపోతుల భాస్కర్, గణేష్, మారగొని నవీన్ గౌడ్, చిన్నాల అలివేలు జానయ్య, జూలకంటి సైదిరెడ్డి ,గడిగ శ్రీను, వజ్జ రమేష్ యాదవ్, బాబా, పిల్లి రమేష్ యాదవ్, ఇటికాల శ్రీనివాస్ , నల్లగొండ అశోక్, గురజ వెంకన్న, లలిత, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి, జహంగీర్, పాదం అనిల్, రంజిత్, నరసింహ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ బెనిఫిట్స్ వెంటనే అందజేయాలి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ఇటీవల రిటైర్డ్ అయిన, ఉపాధ్యాయ అధ్యాపకులకు ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్, సంవత్సరకాలం గడుస్తున్న రాలేదని రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని, పీఆర్టీయూ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిలిగిరి రామకృష్ణారెడ్డి, పధాన కార్యదర్శి కట్టబత్తుల గణేష్ మాట్లాడుతూ,గత 35 సంవత్సరాలుగా ప్రభుత్వంలో సేవలు అందిస్తూ, పాఠశాలల అభివృద్ధికి, విద్య వ్యవస్థ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని అన్నారు. రిటైర్డ్ అయిన ప్రతి ఉపాధ్యాయ అధ్యాపకులకు రిటైర్డ్ తర్వాత వచ్చే బెనిఫిట్స్ రాకపోవడంతో ఎంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఆడపిల్లల పెండ్లిండ్లు చేయడానికి ఆసరాగా ఉంటుందనుకున్న బెనిఫిట్స్ రాకపోవడంతో నిరాశ ఎదుర్కొంటున్నామని అన్నారు. ఎంతోమంది ఉపాధ్యాయులు ఆర్థిక



లావాదేవీలతో సతమతమవుతూ ఆత్మహత్యలకు దారితీస్తుందన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందని తెలిపారు. తమకు రావాల్సిన బెనిఫిట్స్ తక్షణమే వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమకు న్యాయం చేస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, కే వెంకటరెడ్డి,మహమ్మద్ ముస్తఫా, అలీఖాన్, ఇంద్రసేనారెడ్డి,బి ప్రతాపరెడ్డి,వందనం వెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

సోమవారం | ఫిబ్రవరి 03, 2025 | www.navatelangana.com

బీసీ రాజకీయ యుద్ధభేరి సభకి భారీగా తరలిన నాయకులు



నవతెలంగాణ-నూతనకల్

వరంగల్‌లో జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభకి మండల నుండి భారీ సంఖ్యలో బీసీ నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. ఇదే సభకి బయలుదేరిన మిర్యాలగూడెం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తమ్మడ బోయిన అర్జున్ మండల కేంద్రంలో స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో శాలువాతో సన్మానించారు. అనంతరం వారి వెంట సభకు తరలి వెళ్లారు. సభకి తరలి వెళ్లిన వారిలో వారిలో బీసీ సంఘ జిల్లా నాయకులు ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ బంటు బద్రి చిత్తలూరి నారాయణ బొడ్డుపల్లి అంజయ్య జటంగి గణేష్ యాదవ్ దరిపెల్లి వీరన్న వేల్పుల రఘు తండు శ్రీను బంటు క్రాంతి కుమార్ దేవరకొండ సాయి భాను బొల్లెపల్లి సాయి రమేష్ గణేష్ కిరణ్ తదితరులు ఉన్నారు.

వర్క్ హాలిడే కు సీఐటీయూ మద్దతు



నవతెలంగాన-చిట్యాల

చిట్యాలలో ప్రైవేటు ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిపే వర్క్ హాలిడే (టూల్ డౌన్) కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మద్దతు తెలిపారు.చిట్యాలలో ఆదివారం ప్రారంభమైన ర్క్ హాలిడే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రైవేటు ఎలక్ట్రీషన్,పీఓపి, ప్లంబర్, టైల్స్, మార్బుల్స్ వంటి వర్కర్స్ రేట్లను భవన నిర్మాణ కాంట్రాక్టులు, గుత్తేదారులు, యజమానులు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బరాల స్వామి, సీనియర్ నాయకులు కమ్మంపాటి నర్సింహా,అరూరి సత్తయ్య, బెల్లి యాదయ్య,తాడూరి చంద్రం,లింగస్వామి,బద్దుల రమేష్, గుడిసె లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పెద్దగట్టు దిష్టిపూజ మహోత్సవం



- కేసారం నుంచి పెద్దగట్టుకు చేరిన దేవరపెట్టె
- ఓ లింగా.. ఓ లింగా నామస్మరణతో మార్మోగిన గొల్లగట్టు
- భారీ బందోబస్త్ కల్పించిన పోలీసులు
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- భేరీలు, కత్తులు కటార్లతో, గజ్జెల లాగులతో యాదవ సోదరులు విన్యాసాలు



నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచిన సూర్యాపేట పట్టణ పరిధిలోని దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర దిష్టిపూజ కార్యక్రమాలు యాదవ సోదరుల ఆచారాల ప్రకారం ఆదివారం రాత్రి అత్యంత వైభవంగ నిర్వహించారు. ఈనెల 16 నుంచి 20 వరకు 5 రోజుల పాటు జరిగే జాతరకు 15 రోజుల ముందు మధుమాసం అమావాస్య రోజు నిర్వహించే ప్రధాన ఘట్ట కార్యక్రమంలో భాగంగా పురాణాల ప్రకారం మహబూబాబాద్ జిల్లాలోని తొర్రుర్ మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో ఉన్న అందనపు సౌడమ్మ దేవరపెట్టెను బైకాన్లు శనివారం సూర్యాపేట మండలంలోని కేసారం గ్రామానికి చేర్చారు. మెంతబోయిన, మున్నా వంశస్తుల దేవరపెట్టెను పసుపు కుంకుమలతో అలంకరణ చేసి దీప దీపధారణ చేసి కొబ్బరికాయలు కొట్టి బంతిపూలతో అలంకరించి పూజలు చేశారు. అనంతరం కేసారం నుంచి పాదయాత్రగా సంబరాలు చేసుకుంటూ అర్ధరాత్రి గట్టుకు చేర్చారు. యాదవ సోదరులు భేరీలు, కత్తులు కటార్లతో, గజ్జెల లాగులతో విన్యాసాలు చేస్తూ ఓ లింగా.. ఓ లింగా అంటూ కేరింతలతో దేవరపెట్టెకు ఎదురుపోయి స్వాగతం పలికి పెట్టెను తాకేందుకు భక్తులు పోటీ పడ్డారు.

గట్టుపై పూజ తంతు..

పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి ఆలయ ప్రాంగణంలోని మండపంలో లింగమంతుల స్వామి చౌడమ్మ దేవాలయాలకు ఎదురుగా పసుపుతో రాసిన చంద్ర పట్టణంలో దేవరపెట్టను ఉంచారు. అనంతరం బైకానులు పూజ కార్యక్రమాలు చేపట్టారు. యాదవుల సంప్రదాయం ప్రకారం కేసారం గ్రామానికి చెందిన మెంతబోయిన వంశస్థులు గుంపుల తిరుమలగిరి గ్రామానికి చెందిన మున్న వంశస్థులు తమ వెంట తెచ్చిన కొత్త మట్టి బోనం కుండలో బియ్యం పసుపు వేసి వండారు. వండిన బోనం కుండలకు పసుపు కుంకుమతో బొట్లు పెట్టి బంతిపూలతో అలంకరించి దేవతలకు నైవేద్యంగా పెట్టారు. మున్న వంశస్థులు వండిన బోనాన్ని లింగమంతుల స్వామికి మెంతబోయిన వంశస్థులు వండిన బోనాన్ని చౌడమ్మ తల్లికి రెండు కుంభాలుగా రాసులుగా పోశారు. వండిన బోనం కుండలోంచి అన్నం ముద్దను కొద్దిగా తీసుకొని దీపారాధన చేసేందుకు కంచుడు తయారు చేసి దానిలో నెయ్యి పోసి దీపం వెలిగించి అక్కడ పోసిన అన్నం రాసిపై పెట్టి దేవతలకు మొక్కారు. ఈ క్రమంలో బైకానులు మెంతబోయిన గొర్ల మున్న వంశస్థులకు బొట్టుపెట్టి కంకణాలు కట్టారు. రెండు రాసుల నుండి తీసిన నైవేద్యంలో పెరుగును కలిపి ప్రసాదంగా చేసి హక్కుదారులైన యాదవ వంశస్తులకు పంచారు. అనంతరం చౌడమ్మ తల్లికి మొక్కు చెల్లించి బలి ముద్దను చల్లడంతో దిష్టి పూజా కార్యక్రమం ముగిసింది. దిష్టి పూజ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు ఆ ఘట్టాన్ని చూసేందుకు హాజరయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు 150 మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నేడు సోమవారం ఉదయం పెద్దగట్టుకు వచ్చే భక్తులకు లింగమంతుల స్వామి చౌడమ్మల ప్రసాదం అందరికీ అందజేయనున్నట్లు దేవాలయ కమిటీ ఈవో కుశలయ్య పెద్దగట్టు ఆలయ కమిటీ చైర్మన్ పోలేబోయిన నరసయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తేలయ కమిటీ వైస్ చైర్మన్ పోలేబోయిన నరేష్, కమిటీ సభ్యులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



కార్మిక కర్షకులకు నిల్.. కార్పొరేట్లకు ఫుల్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-హాలియా

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక కర్షకులకు నిల్‌గా కార్పొరేట్ సంస్థలకు ఫుల్‌గా కేటాయించి పేద బడుగు బలహీన వర్గాలకు పొట్టలు కొట్టి బడా బాబులకు కొమ్ముకాస్తు ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. వ్యవసాయరంగంపై సుమారు 50 శాతం మంది ఆధారపడి జీవిస్తుంటే కేవలం రెండు శాతం నిధులు మాత్రమే కేటాయించారని కార్పొరేట్ సంస్థలకు మాత్రం 13 లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పించాలని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వ రంగ సంస్థలో నవరత్నాలు, ఇతర సంస్థలని మొత్తం 78 రంగాలను ప్రైవేటు పరం చేయాలని ఎల్ఐసిలో 100శాతం విదేశీ పెట్టుబడులు పెట్టించాలని బొగ్గు కనీసంపదలను ప్రైవేటుపరం చేయాలని కుట్రపూరితంగా ఈ బడ్జెట్ ఉన్నదని ఆవేదన వ్యక్తపరిచారు. తెలంగాణలో 8 మంది పార్లమెంట్ సభ్యులు ఇద్దరు మంత్రులు ఉన్న నయా పైసా తెలంగాణకు ఎందుకు కేటాయింపులు జరిపించలేకపోయారని వారిని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ బీహార్ ఢిల్లీ గుజరాత్లకు మాత్రమే కేటాయింపులు జరిగాయని మిగిలిన రాష్ట్రాలకి మొండి చేయనని ఆవేదన వ్యక్తపరిచారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన ఈ బడ్జెట్ పై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండ్రెడ్డి నాగిరెడ్డి, మండల కార్యదర్శి అవుతా సైదులు, మండల కమిటీ సభ్యులు పొదిలి వెంకన్న, రేబిల్లి వెంకటేశ్వర్లు, కారంపొడి ధనమ్మ, కోరే రమేష్ తదితరులున్నారు.

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలకు పటిష్ఠ భద్రత

- భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు: ఎస్పీ శరత్ చంద్రపవార్



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

చెర్వుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేశామని ఎస్పీ శరత్ చంద్రపవార్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 9 వరకు జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల ఇబ్బందులు కలగకుండా ఐదుగురు డీఎస్పీలు, 25 మందిసీఐలు,93 మంది ఎస్సైలు186 మహిళా సిబ్బందితో కలిపి మొత్తం 900 మందితో పటిష్ఠభద్రతా పరమైన ఏర్పాట్లు తీసుకున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు గుట్ట పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ రెగ్యులరైజేషన్ చేస్తూ ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే వాహనదారులు రోడ్డు పక్కన వాహనాలు ఆపి భక్తులకు అసౌకర్యం కలిగించవద్దన్నారు. వాహనదారులు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలకు మాత్రమే పార్క్ చేసుకోవాలని కోరారు. స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కొరకు క్యూలైన్‌లో వెళ్ళుటకు బారీకేడ్లు ఏర్పాట్లు చేసి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. దొంగతనాలను జరగకుండా నివారించుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గుట్ట పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్‌కి అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. భక్తులకు ఇబ్బందులు ఏర్పడిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ గాని డయల్ 100కి గాని సమాచారం అందించాలన్నారు.

స్థానిక ఎన్నికల సమరానికి సై

- మార్చి 21 న పది పరీక్షలు
- 15 లోపే పూర్తి చేయాలని ప్రభుత్వ కసరత్తు
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ,మున్సిపల్ ఎలక్షన్లనిన ఒకే దఫాలో నిర్వహించాలని యోచిస్తున్న ప్రభుత్వం
- ఆశావహుల్లో చిగురిస్తున్న ఆశలు



నవతెలంగాణ-మోటకొండూరు

స్థానిక ఎన్నికల సమరానికి సమయం ఆసన్నమైందా? అంటే కచ్చితంగా ఔననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం సైతం పావులు కదుపుతుండడం, ఆశావహుల్లో ఆశలు రెట్టింపయ్యాయి. కోర్టు అడ్డంకులు తొలగుతున్నందున ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. మార్చి 21 న పదో తరగతి పరీక్షలు ఉన్న నేపథ్యంలో ఫిబ్రవరి నుండి మార్చి 15 లోపు ఎన్నికలు నిర్వహిస్తే ఎలా ఉంటుందని ఆలోచిస్తోంది. ఒకవేళ ఎలాంటి ఆటంకాలు కలగకుంటే ఎన్నికల ప్రక్రియ అంతా పూర్తి చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అలా చేస్తే ఎన్నికల నిర్వహణకు కేంద్రం నుండి వచ్చే రూ.1500 కోట్లు వ్యయ భారం తగ్గుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది.ఎన్నికల సామగ్రిని సైతం సిద్ధంగా ఉంచారు. ఇక బీసీ రిజర్వేషన్‌పై 22 శాతం అమల్లో ఉన్న వాటిని 42 శాతానికి పెంచడం వల్ల అన్ని రకాల రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.తద్వారా ప్రభుత్వం మాత్రం డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి కులగణన చేపట్టిన విషయం అందరికీ విధితమే.

పైరవీకారుల్లో నూతనోత్సాహం..పోటీదారుల్లో ఒప్పందాలు

మండలంలోని కొన్ని గ్రామాల్లో అన్నీ తనకే తెలుసు తాను చెప్పిందే వేదంగా విహరిస్తూ పబ్బం గడిపే పైరవీకారుల మొఖాల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఎందుకంటే పోటీ చేసే అభ్యర్థులు పైరవీకారులు ఏది చెబితే పోటీదారులు అది చేయాల్సిందే.గెలుపోటములు తానే నిర్ణయిస్తాడు. దీనికి ప్రధానకారణం గ్రామాల్లో నిరక్షరాస్యత కారణం' మరికొంత మంది చదువుకున్నపటికీ ప్రజలతో సంబంధాలు లేకపోవడంతో ఆ గ్రామాల్లో పరవీకారులదే పై చేయిగా ఉంటుంది. మరికొన్ని గ్రామాల్లో 'బాంచెన్ దొర కాల్మొక్త' అనే నానుడి ఇంకా తొలగలేదు.వీరిని కాదని విజయం సాధించలేరు.మండలకేంద్రంలో ఇప్పటికీ కొన్ని గ్రామాలు అలాగే ఉండడం విశేషం. ఇక పోటీ చేసే అభ్యర్థుల మద్య సర్పంచ్ కు మద్దతు తెలిపిన వారికి ఎంపీటీసీ పదవి వరిస్తుందని ఎంపీటీసీగా పోటీచేసే అభ్యర్థికి సర్పంచ్ అభ్యర్థి మద్దతు ఇచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి.దేనికీ పోటీ చేయని అభ్యర్థులు అవకాశం కోసం ఎదురుచూస్తూ అందినకాడికి ఇరువైపులా దండుకునే విధంగా ఎదురు చూస్తున్నారు.

అంతర్గతంగా అధిష్టానంతో సంప్రదింపులు చర్చలు

బయటికి పొక్కకుండా ఇప్పటి నుండే కొంత మంది ఏకంగా సంప్రదింపులు జరుపుతూ పార్టీలో చేరి పార్టీ నుండే సర్పంచ్ లేకుంటే ఎంపీటీసీ ఏదో ఒకటి సాధించవచ్చనే ధోరణితో స్థానిక నాయకులకు సమాచారం లేకుండానే అధిష్టానంతో సంప్రదింపుల ప్రయత్నాలు సాగిస్తున్నారు.అటు కాంగ్రెస్ ఇటు బీ ఆర్ఎస్ నువ్వా నేనా? అని పోటా పోటీగా ఉవ్విళ్లూరుతున్నాయి. మర్యాదలు మాటామంతి మందలింపు యేండ్ల పంచాయితీలకు తెర దించుతూ చిన్నా..పెద్దా తేడా లేకుండా పోటీ చేసేవారు. ఆప్యాయంగా పలకరిస్తూ విబేధాలు ఉన్న వారితో పరోక్షంగా మధ్యవర్తి ద్వారా మాటలు కలుపుకునే ప్రయత్నాల్లో మునిగితేలుతున్నారు.ఏండ్ల తరబడిగా భూ పంచాయితీ ఇతర ఇరువర్గాలకు ఘర్షణలతో ఏర్పడిన పంచాయితీని సయోధ్య కుదుర్చేందుకు ముందుకుసాగుతున్నారు.ఓట్లు తమవైపుకు మరల్చుకునేందుకు ఇప్పటి నుండే పావులు కదపడం వారికి మద్యాన్ని అందిస్తూ తమ వైపునకు తిప్పుకుంటున్నారు.అంతేగాకుండా కోర్టు కేసులను సైతం రాజీ కుదుర్చుకునే వరకూ వెళ్లాయంటే ఏ మేరకు ప్రయత్నాలు సాగిస్తున్నారో దీన్ని బట్టే అర్థమవుతుంది.ఇక అసమ్మతి నేతలకు అవకాశం దక్కుతుందా లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. మండలంలో అధికార కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు నెలకొన్న మాట నిజమే ఐనప్పటికీ సమన్వయంలేకున్నా అధిష్టానం మండల బాధ్యున్ని నియమించి కొంత మేరకు భర్తీ చేసినప్పటికీ క్షేత్ర స్థాయి లో గ్రామాల్లో ఇంకా క్యాడర్ ఒకే గొడుగు వైపు రాలేకపోతున్నాయి.వివిధ గ్రూపులుగా ఉండడం స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొంత మంది ఆశావహులు గుట్టు చప్పుడు కాకుండా కులాలను కూడ గట్టే పనిలో పడ్డారు

నాలుగు పథకాలతో తెచ్చిన కొత్త చిక్కులు

రాష్ట్ర ప్రభుత్వం 4 పథకాల ద్వారా గ్రామ సభ ప్రజా పాలన నిర్వహించగా లబ్దిదారుల లిస్టులో తమ పేర్లు రాలేదని ప్రజలు గగ్గోలు పెట్టడంతో బీఆర్ఎస్ అదే బ్రహ్మాస్త్రంగా ముందుకు అడుగు వేసి ప్రజల్లో చైతన్యం నింపుతుంది.స్థానిక ఎన్నికలు వస్తున్నందునే హడావుడి అని ప్రచారం చేస్తూ అవకాశంగా మలచుకొని సంక్షేమ పథకాలలో నిజమైన అర్హులకు రాలేదని తమ పేర్లు లేని వాళ్ళకు గ్రామసభలో అండగా నిలబడి కొన్ని గ్రామాల్లో ఆందోళనలు చేసిన విషయం అందరికీ విదితమే.విడతల వారీగా అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ చెప్పుకొస్తుంది.సీపీఐఎం, సీపీఐ తమకు పట్టున్న గ్రామాల్లో పోటీకి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. పొత్తులు కుదిరితే బీఆర్ఎస్‌తో లేక కాంగ్రెస్‌తో ఏదైనా పొత్తులకు వామ పక్ష పార్టీలు పెట్టుకుంటే వీరు కొన్ని గ్రామాలు సర్పంచులు, ఎంపీటీసీలు ఏవైనా అడగొచ్చు. అధికార పార్టీతోనే దాదాపు పొత్తు ఉంటుందని భావించినప్పటికీ మొన్న జరిగిన గ్రామసభలో ప్రజల్లో సానుకూలత లేకపోయినా వ్యతిరేకత మాత్రం బాగా పెరిగిపోయింది.బీజేపీ సైతం ఒంటరిగానే పోటీ చేస్తుందని మోడీ, అమిత్ షా,చరిష్మా తో కార్యకర్తలను సన్నద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యామని అన్ని గ్రామాల్లో పోటీ చేస్తుందని సర్పంచ్,ఎంపీటీసీ ఎక్కువ స్థానాలు గెలుచుకుంటామని ఆ దిశగా మా ప్రయత్నాలు సాగుతున్నాయని ఆ పార్టీ ముఖ్యనేత పేర్కొంటున్నారు.

మండలంలోని ఓటర్ల సంఖ్య, గ్రామ పంచాయతీలు ఎంపీటీసీలు

మండలంలో డిసెంబర్ 2024 నాటికి మండలవ్యాప్తంగా ఉన్న ఓటర్ల సంఖ్య 20886.ఆ తర్వాత కొత్తఓటర్లు నమోదు చేసుకున్నప్పటికీ ఇంకా వెలువడలేదు.ఇక గ్రామ పంచాయతీలు 18 ఉండగా ప్రస్తుతం అమ్మనబోలు నుండి అబిద్‌నగర్, మాటూరు నుండి పెద్దబావి కలిపి రెండు గ్రామ పంచాయతీలు కలుపుకొని 20 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.ఇక ఎంపీటీసీలు 7 స్థానాలు ఉండగా పెంచుతారా ?లేక పాత వాటితోనే సరిపెడతారా అనేది వేచి చూడాలి.2011 జనాభా లెక్కల ప్రకారం మండలంలో ఉన్న జనాభా 24,324 మంది ఉన్నారు.

కబడ్డీ సూర్యాపేట జిల్లా జట్టు ఎంపిక



నవతెలంగాణ-నేరేడుచర్ల

సూర్యాపేట జిల్లా సీనియర్ కబడ్డీ జట్టు ఎంపికలు నేరేడుచర్లలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నేరేడుచర్ల కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న కబడ్డీ పోటీలను ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కబడ్డీ పోటీలలో సూర్యాపేట జిల్లా జట్టుకు చెందిన సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ క్రీడాకారులకు నూకల సందీప్ రెడ్డి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కబడ్డీ ఆసోసియేషన్ మండల కార్యదర్శి పంగ సైదులు, శెట్టి రామచంద్రరావు, నామ నరసింహరావు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి, అడహాక్ కమిటీ జిల్లా కన్వీనర్ కార్తయ్య, గజ్జల కోటేశ్వరరావు, ఇంజమూరి శ్రీకాంత్,ఎండి కలీం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనే సూర్యాపేట జిల్లా పురుషుల సీనియర్ కబడ్డీ జట్టు ఎంపికైనట్లు అడహాక్ కమిటీ చైర్మన్, కన్వీనర్ ఆర్. భూలోకరావు, జి.కార్తయ్య, తెలిపారు. ఈనెల 4 నుండి 7 వరకు జరిగే 71వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పురుషుల కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు బి. సతీష్, ఎస్. అనిల్, కె.సాయి, ఏ.నవీన్, బి. శ్రీకాంత్, బి.జానకి రాములు, బి.సైదులు, పి.కార్తీక్, టి. వినోద్, ఎం.జానీ, బి.మాధవరెడ్డి, కె.వీరస్వామి ఎంపికయ్యారు. ఈ క్రీడలకు కోచ్ సిహెచ్ వినయ్, మేనేజర్‌గా కర్ణాకర్ వ్యవహరించారు.

మాల మహానాడు అధ్యక్షులుగా సోమేశ్వర్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మాల మహానాడు మండల కమిటీ అధ్యక్షులుగా సర్వేలు గ్రామానికి చెందిన ఈసం సోమేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండలకేంద్రంలోని రాఘవేంద్రగార్డెన్‌లో నిర్వహించిన ఆ కమిటీ సమావేశంలో అధ్యక్షులుగా ఈసం సోమేశ్వర్,ఉపాధ్యక్షులుగా ఈద శంకరయ్య, మహేశ్వర స్వామి, గుండమల్ల మల్లేష్, ఈసం యాదయ్య,ఈసం రమేష్,మంచాల ఐలయ్య,ప్రధాన కార్యదర్శిగా కట్ట గాలిబ్ రోషన్,సహాయ కార్యదర్శులుగా గురుమిద్ద గోపాల్,మంచాల రాములు,గుండమల్ల కృష్ణ, కోశాధికారిగా మంచాల నరసింహ,ప్రచార కార్యదర్శిగా మహేశ్వరం విగ్నేశ్వర్,ఈసం సత్యనారాయణ,కట్ట బౌరేష్,సరిపల్లి సత్య నారాయణ, గుంధ మల్ల బాలకృష్ణలతో పాటు 10 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి ఆ సంఘం మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

సత్యనారాయణ సేవలు మరువలేనివి

నల్గొండ డివిజన్ ఏపీఎం శంకర్‌నాయక్



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

తెరట్‌పల్లి బ్రాంచ్ అసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్ రామదాసు సత్యనారాయణ సేవలు మరువలేనివని నల్లగొండ డివిజన్ ఏపీఎం శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర గార్డెన్ లో నిర్వహించిన సత్యనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక సబ్ పోస్టాఫీస్ సిబ్బంది మెమొంటో, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోస్ట్‌మాస్టర్ వెంకటేశ్వర్లు, నరసింహ, బల్లెంరామస్వామి, గంట్లకృష్ణారెడ్డి, అలిసేరి చిరంజీవి, పాండునాయక్, వెంకటరెడ్డి, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యానాయక్‌కు ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్ కమాండెన్స్ అవార్డు



నవతెలంగాణ-పెద్దవూర

తిరుమలగిరి మండలం జమ్మంకోట తండాకు చెందిన రమావత్ లక్ష్యానాయక్ జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో సీఆర్పీఎఫ్ జవాన్‌గా దేశ రక్షణ విభాగంలో పనిచేస్తున్నారు. ఆదివారం చెన్నై శిక్షణా కేంద్రంలో ఉత్తమ కమాండెన్స్‌గా రమావత్ లక్ష్యానాయక్ ఎంపిక కావడంతో డిప్యూటీ కమాండెంట్ విజయ్ కుమార్ చేతుల మీదుగా బెస్ట్ ఫీజికల్ ఇన్‌స్ట్రక్టర్ కమాండెన్స్ అవార్డుతోపాటు సర్టిఫికెట్ అందుకున్నారు. మొత్తం 1000 మంది శిక్షణలో పాల్గొనగా లక్ష్యానాయక్‌కు బెస్టు ఫిజికల్ కమాండెన్స్ అవార్డు రావడం పట్ల జిల్లాలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అవార్డు, సర్టిఫికెట్ తీసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని లక్ష్యానాయక్ అంనందం వ్యకం చేశారు.

కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్



నవతెలంగాణ-నిడమనూరు

ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, తెలంగాణకార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ, ఆదానీలకు మేలు చేసే విధంగా ఉందని పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని వారన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు, కూటమి భాగస్వామ్యపక్షాల రాష్ట్రాలకు తప్ప బడ్జెట్లో కేటాయింపులు మిగతా రాష్ట్రాలకు కేటాయించలేదని, బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చూపించిందని, కనీసం తెలంగాణ పదాన్ని ఎత్తడానికి కూడా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చొరవ చూపలేదని తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి చెందిన 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్రానికి కేటాయింపులు చేయించడంలో చిత్తశుద్ధి చూపలేకపోయారని వారు అన్నారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను ప్రజలందరూ తిరస్కరించాలని కేంద్ర ప్రభుత్వ తీరును ప్రజలు గమనించి తెలంగాణ పట్ల వ్యతిరేక మొండివైఖరిని ప్రజలు ఖండించాలని వారి సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, వింజమూరు శివ, తోటపల్లి బాల నారాయణ, వెంపటి మహేష్, లెంకలపల్లి పరిపూర్ణాచారి, వింజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

చిన్న అడిచర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎడ్ల వెంకటయ్య మృతి బాధాకరమని పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి అన్నారు. ఆదివారం చిన్న అడిచర్లపల్లి గ్రామంలో వెంకటయ్య నివాసం స్వగృహం నందు వెంకటయ్య మృతదేహానికి పూలమాలేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటయ్య మృతి చెందడం ఎంతో బాధాకరమని వారి లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అన్నారు. వీరి వెంట గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, కోట్ల జగదీష్, పిల్లి శ్రీను, బద్రి, ఆంజనేయులు, సైదులు, దుర్గయ్య తదితరులు ఉన్నరు.

ఎంపీటీసీ స్థానాలపై అఖిలపక్ష సమావేశం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని ఎంపీటీసీ స్థానాల ఏర్పాటు అభ్యంతరాలపై ఆదివారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మున్నయ్య అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. గతంలో మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. నూతనంగా ఏర్పడిన గట్టుపల్ మండలంలో అంతంపేట, నామాపురం ఎంపీటీసీ స్థానాలు కలవడం జరిగింది. ఎంపీటీసీ స్థానాల మార్పు చేర్పుల అభ్యంతరాలపై ఎంపీడీవో ఆయా పార్టీల నాయకులతో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, బీజేపీ మండల అధ్యక్షులు రాజేంద్ర నాయక్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్, మాజీ సర్పంచ్ లక్ష్మీప్రసన్న రవి, నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, మహేందర్ పాల్గొన్నారు.

నిరుపేదలను నిండా ముంచిన కేంద్ర బడ్జెట్

నవతెలంగాణ-మర్రిగూడ

కార్పొరేటర్లకు కాపు కాస్తూ బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ నిరుపేదలను నిండా మంచిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను కాల్చి నిరసన వ్యక్తం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కొత్తగా నిధులు కేటాయించలేదని, గత సంవత్సరం మాదిరిగానే 63 వేల కోట్లకే పరిమితమైందన్నారు. విద్య వైద్య రంగాన్ని విస్మరించిందని పేర్కొన్నారు. బడ్జెట్ కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక బడ్జెట్ అన్నారు.రాజకీయ లబ్ధి కోసమే కేంద్ర బడ్జెట్ ఉన్నదని,ఎన్నికలు జరిగే ఢిల్లీ,బీహార్ కి ఎక్కువ నిధులు కేటాయించిందన్నారు.8 మంది బిజెపి ఎంపీలు,ఇద్దరు మంత్రులు ఉన్నా బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా అని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో నీలకంఠం రాములు దామెర లక్ష్మి కొట్టం యాదయ్య నిరసన వ్యక్తం చేశారు.

దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

సకల జనులు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నట్లు పాస్టర్ సామాజిక వేత ధీరావత్ హన్యనాయక్ తెలిపారు. విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరం ఏర్పాటు చేసి 33 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు. వికలాంగులు. అనాధ చిన్నారులకు సేవచేసే భాగ్యం తనకు దేవుడు ప్రసాదించడం సంతోష దాయకమన్నారు. ఫెయిత్ బంజారా ఆశ్రమం ద్వారా కరోనా కాలంలో కులము. మతం. వర్ణ భేదం లేకుండా ఇంటింటికి వెళ్లి పేద వర్గాలకు నిత్యవసర సరుకులు. కూరగాయలు. బియ్యం అందించిన విషయాన్ని గుర్తు చేశారు మారుమూల గ్రామాలకు సైతం పేద విద్యార్థులకు. నిరుపేదలకు విద్యా. వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో రమాబాయి. సుధారాణి. డేవిడ్. సంధ్య. మంగ. రాములమ్మ. పాపయ్య. కోటేశ్వరరావు. తరుణ్. అభి నాష్ రెడ్డి. మంజునాథ్ పాల్గొన్నారు.

బుర్రి శ్రీనివాస్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బత్తుల ఉషయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కాంగ్రెస్ మండలాధ్యక్షులు బత్తుల ఉషయ్య ఆదివారం నల్లగొండ పట్టణంలో మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డికి జన్మదినం సందర్భంగా పూలబొకే ఇచ్చి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడెం చెందిన కాంగ్రెస్ నాయకులు వడ్డే భూపాల్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీటీసీ దంపతులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని 13వ వార్డుకు చెందిన దామర్ల తిరుపతయ్య కుమార్తె వివాహం నేరడ గ్రామంలో జరగగా, విశ్రాంత ఉపాధ్యాయులు, విద్యావేత్త రాధారపు భిక్షపతి మాజీ ఎంపీటీసీ రాధా రపు విజయలక్ష్మి దంపతులు ఆదివారం హాజరయ్యారు. నూతనవధూవరులను ఆశీర్వదించారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన గోలి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మర ణించగా ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత-నర్సింహాగౌడ్ ప్రగాఢసానుభూతి తెలిపారు.రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ ఏనుగు రఘుమారెడ్డి,పాలసంఘం చైర్మెన్ మారగోని యాదయ్య, శంభులింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మెన్ ఆరూరి నరసింహ, కాంగ్రెస్ నాయకులు అంతటి శోభ వెంకటేష్, చిరగొని శ్రీశైలం, పబ్బుగిరి ప్రసాద్, ఏనుగు సుధాకర్‌రెడ్డి, కాటం సత్తయ్య, గోలి గణేష్, దేశబోయిన మల్లేష్, అంశాల శ్రవణ్, గోలి శంకరయ్య,గుండెపురి చంద్రయ్య, వట్టిపల్లి మల్లేష్, చెరుకు నాగరాజు, గోలి మహేష్, ఆరూరిపాండు, గోలినరేష్,గోలిరాజు,వడ్డేపల్లి శివకుమార్,ఎస్‌కె.జహంగీర్, ఆరూరి శివ,బైకాని స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పదో తరగతి విద్యార్థులు ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధం కావాలని లయన్స్‌క్లబ్ సూర్యాపేట రీజినల్ చైర్ పర్సన్ గుడిపాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ చాలెంజర్స్ నల్గొండ అధ్యక్షులు అద్దంకి కృష్ణమాచారి ఆధ్వర్యంలో శనివారం 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్టు వితరణ కార్యక్రమాన్ని చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంగా చదివి తమ అనుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా ఉపాధ్యాయులు సూచించిన ప్రకారం పరీక్షలను రాయాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ప్రతిభ ఉంటుందని తనకున్న ప్రతిభతో 10 జీపీఏ సాధించాలన్నారు. లయన్స్ క్లబ్ నల్గొండ చాలెంజర్స్ అధ్యక్షులు అద్దంకి కృష్ణమాచారి మాట్లాడుతూ. పదవ తరగతి పరీక్ష లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మండల ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.3000, రూ.2వేలు, రూ.వెయ్యి నగదు బహుమతిగా ఇవ్వనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. రాములు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు వనం శ్రీకిషన్, కాంగ్రెస్ నాయకులు ఎండి సర్వర్అలీ, ఉపాధ్యాయులు రాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సతీమణి పుష్ప

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల కేంద్రంలోని చిన్ననారా యణపురం గ్రామానికి చెందిన వంగూరిస్వామి కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్పక్క పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల భరత్, సట్టు సత్తయ్య, వేముల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పబ్బతి సత్తయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డుకు చెందిన పబ్బతి సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మున్సిపల్ చైర్మెన్ చౌగోని రజిత-శ్రీనివాస్‌గౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట కౌన్సిలర్లు రాచకొండ సునీల్, యాసారపు లక్ష్మి-వెంకన్న, మట్టిపల్లి కవిత- వీరేందర్ తదితరులు ఉన్నారు.

గోవాలో వివాహ వేడుకలో ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

గోవాలో ఆదివారం సీఎల్పీ కార్యాలయ సెక్రెటరీ పుర్ణభోద శ్రీకాంత్ కుమార్తె ప్రణీత రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పసూనురి వెంకట్‌రెడ్డి కుమారుడు వినయ్ వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మీలా రాములమ్మ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన మీలా శ్రీనివాసులు మాతృమూర్తి మీలా రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం గ్రామ ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి వెంట మాజీ ఎంపీటీసీ గోనె నరసింహారావు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వనం చంద్రరావు, పగడాల శ్రీనివాస్‌రెడ్డి, ఆలకుంట్ల యాదగిరి, పుట్ట శ్రీను తదితరులు ఉన్నారు.

చండూరు మండలంలో తగ్గిన ఎంపీటీసీ స్థానాలు

నవతెలంగాణ-చండూరు

చండూరు మండ లంలో ఇప్పటి వరకు 11 ఎంపీటీసీస్థానాలు ఉండగా, కొన్ని గ్రామాలను కలిపి గట్టుప్పల్ ను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయడంతో వాటి సంఖ్య 8కి తగ్గింది. ప్రస్తుతం చండూరు మండలంలో బంగారి గడ్డ, బోడంగిపర్తి, దోనిపాముల, గుండ్రాంపల్లి, కస్తాల, కొండాపురం, పుల్లెంల, ఉడతలపల్లి ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు.అయితే శనివారం నిర్వహించిన అఖిలపక్ష నాయకుల సమావేశంలో వీటిపై కొన్ని అభ్యంతరాలు వచ్చాయి. పుల్లెంల ఎంపీటీసీ పరిధిలో ఉన్న ఇడికుడ, బోడంగిపర్తి పరిధిలో ఉన్న తాస్కాని గూడెం, బంగారిగడ్డ పరిధిలో ఉన్న గొల్లగూడెం గ్రామాలను కలిపి కొత్త ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ రాంరెడ్డి తెలిపారు.

మందకృష్ణ మాదిగను కలిసిన మేడి ప్రియదర్శిని

నవతెలంగాణ-నకిరేకల్

బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని ఆదివారం హైదరాబాద్‌లో మంద కృష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగకు అండగా ఉంటామని తెలిపారు.

చంద్రమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన సత్తయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్పల్లి మండలం చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన గంటీల చంద్రయ్య సతీమణి చంద్రమ్మ ఆదివారం అకాల మరణం చెందగా మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో తిరుగుడు రవియాదవ్, బొబ్బలి యాదగిరి యాదవ్, తిరుగుడు యాదయ్య,శ్రీనివాస్‌రెడ్డి, నడింపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి ధన్యవాదాలు తెలిపిన పరిరక్షణ సమితి సభ్యులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలకేంద్రంలోని నల్లగొండ రోడ్డు వద్ద రోడ్డు ఎత్తు ఉండడం వల్ల ప్రయాణికులకు, వాహనదారులకు జరుగుతున్న ఇబ్బందిని నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి సభ్యులు పంచాయతీ కార్యదర్శి దృష్టికి అదేవిధంగా రోడ్డు కాంట్రాక్టు సూపర్వైజర్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. స్పందించిన వారు మట్టిని పోయించారు.దీంతో నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి సభ్యులు పంచాయతీ కార్యదర్శికి ధన్యవాదాలు తెలిపారు.

రోడ్డు విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు ప్రభుత్వము మారడంతో 15 నెలల నుండి అసంపూర్తిగా ఆగిపోయి పట్టణ ప్రజల ఆశ అడియాశగానే మిగిలిపోయింది.అసంపూర్తిగా నిలిచిపోయిన పనులు ఎప్పుడు ప్రారంభం అవుతాయో ఎప్పుడు పూర్తి అవుతాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా ఆగిపోవడంతో గ్రామ ప్రజలు, ముఖ్యంగా దుకాణదారులు దుమ్ము ధూళితో ఆరోగ్యపరంగా, ఇబ్బందులకు గురి అవుతున్నారని, నల్లగొండ చౌరస్తాలో, పసునూరి దయాకర్ దుకాణం ముందు రోడ్డు వద్ద గుంతలు ఏర్పడడంతో ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు అదుపుతప్పి కింద పడిపోతున్నారని, వర్షాకాలంలో రోడ్డు పరిస్థితి వర్ణనాతీతమని కావున అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులను సాధ్యమైనంత త్వరలో పూర్తిచేసి పట్టణ ప్రజల ఇబ్బందులను తొలగించాలని, నార్కట్‌పల్లి పట్టణ మండల ప్రజల పక్షాన అఖిలపక్ష కమిటీ ఆదివారం డిమాండ్ చేసింది.

మందకృష్ణ మాదిగను కలిసిన మేడి ప్రియదర్శిని

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని ఆదివారం హైదరాబాద్లో మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగకు అండగా ఉంటామని తెలిపారు.

జిల్లా కబడ్డీ జట్టుకు మండల వాసులు ఎంపిక

నవతెలంగాణ-చింతలపాలెం

సూర్యాపేట జిల్లా కబడ్డీ టీంకు కేంద్రానికి చెందిన పొదిల కార్తీక్, బాణావత్ సైదులు ఎంపికైనట్లు మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నందిరెడ్డి ఇంద్రారెడ్డి, కార్యదర్శి పోటు శ్రీను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ నియోజకవర్గం, నేరేడుచర్లలో జరిగిన సీనియర్ పురుషుల కబడ్డీ సెలక్షన్స్ లో వీరు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన వీరిద్దరూ ఈనెల 4వ తారీఖు నుంచి 7వ తారీఖు వరకు అదిలాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొంటారని అధ్యక్షులు నందిరెడ్డి ఇంద్రారెడ్డి తెలియజేశారు.



అనుముల సోమయ్య చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మోదినిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనుముల నాగయ్య తండ్రి అనుముల సోమయ్య దశదినకర్మ ఆదివారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఆయన వెంట ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ బోళ్ల వెంకటర్రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పెరమళ్ళ శేఖర్, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మేరిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, నాయకులు శేఖర్, సైదులు, జానయ్య, వెంకటేష్, రాజశేఖర్, హరీష్, అల్లి అంజన్‌యాదవ్, నగేష్, మహేష్ పాల్గొన్నారు.



పెద్దవాగుపై ప్రమాదాల నివారణకు రేయిలింగ్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలంలోని ఆలేరు కొలనుపాక మధ్యన గల పెద్ద వాగుపై ప్రమాదాల నివారణకు తక్షణమే రైలింగ్ ఏర్పాటు చేయాలని, రెవెన్యూ డివిజన్ పోరాట కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఆర్యవైశ్య భవనంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. వారం రోజుల వ్యవధిలో ముగ్గురు వాహనదారులు నీటి ఉధృతికి కొట్టుకొని పోయి, వాగులో పడి గాయాలపాలై ఆస్పత్రి పాలైన సంగతి గుర్తు చేశారు.ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తక్షణంగా ఈ వాగుపై రైలింగ్ ఏర్పాటు చేసి, ప్రమాదాలను నివారించాలన్నారు.త్వరలో వాగుపై బిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.బ్రిడ్జ్ నిర్మాణం అయ్యేంతవరకు అత్యవసరంగా ఈ రైలింగ్ ఏర్పాటు చేస్తే ప్రమాదాలను నివారించే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ పోరాట కమిటీ కన్వీనర్ పసుపునురి వీరేశం, కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్ ,చెక్క వెంకటేష్ ,ఎండి సలీం, కళ్లెపు అడవయ్య , సముద్రాల సత్యం, పంగ రవి, బేతి కృష్ణ హరి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి గోపాలపల్లి , వట్టిమర్తి ఇండస్ట్రీ ఏరియాలో నూతన లైను ఏర్పాటు చేయనున్న క్రమంలో సోమవారం ఉదయం 10 గంటలకు మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ చంద్రశేఖర రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాజపేట వడ్డెర సంఘం మండల అధ్యక్షునిగా గొలుసుల యాకూబ్

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ వడ్డెర సంఘం రాజపేట మండల అధ్యక్షుడిగా సోమరం గ్రామానికి చెందిన గొలుసుల యాకూబ్ ని మండల అధ్యక్షునిగా ఈరోజు రాజపేట మండల ముఖ్య నాయకుల సమావేశం సోమరం గ్రామంలో గొలుసుల శంకరయ్య అధ్యక్షతన ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వారికి వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందజేయడం జరిగింది.అనంతరం మండల అధ్యక్షులుగా తనమీద నమ్మకం ఉంచి నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఆయిలమల్లు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. మండలంలో ఉన్న ఏ వడ్డరికి సమస్య వచ్చిన తక్షణమే పరిష్కారం కోసం పనిచేస్తానని ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా మండలంలో ఉన్న వడ్డెర్లకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గొలుసుల శంకరయ్య,దండ్ల ఉప్పలయ్య, గొలుసుల నరసింహ, గొలుసుల స్వామి, గొలుసుల కిష్టయ్య, గొలుసుల ఉపేందర్, పల్లపు సుశీల, గొలుసుల బాబు, దండుగుల యాదమ్మ,వడ్డెర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి అవసరమైన చిత్రం 'ది అవార్డ్ 1996'

- చేనేత కళాకారులపై చిత్రం అభినందనీయం
- దర్శక నిర్మాతలు,నటీనటులకు అభినందనలు
- ది అవార్డ్ ట్రైలర్‌ను విడుదల చేసిన సురేష్ ప్రొడక్షన్స్ అధినేత దగ్గుబాటి సురేష్‌బాబు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

దేశానికి రైతన్న ఎంత ముఖ్యమో..దేహానికి నేతన్న అంతే ముఖ్యం.అలాంటి చేనేత రంగంలో ప్రతిభా వంతులైన కళాకారులు దళారుల చేతుల్లో ఎలా మోసపోతున్నారనే కథాంశంతో భూదాన్ పోచంపల్లికి చెందిన యువ దర్శకుడు బడుగు విజయ్ కుమార్ దర్శకత్వం వహించిన చిత్రం 'ది అవార్డ్ 1996'పలు యదార్థ సంఘటన ఆధారంగా మెగా మేజ్ ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై శ్రీకాంత్ సి సమర్పణలో చిరందాసు ధనుంజయ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది.ఈ సందర్భంగా హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో సురేష్ ప్రొడక్షన్స్ అధినేత దగ్గుబాటి సురేష్ బాబు చేతుల ది అవార్డ్ ట్రైలర్ ను ఆదివారం విడుదల చేశారు.ట్రైలర్ ఆధ్యంతం వీక్షించిన సురేష్ బాబు దర్శక నిర్మాతలు,నటీనటులు,సాంకేతిక నిపుణులను అభినందించారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ది అవార్డు 1996 ట్రైలర్ చాలా బాగుంది. మంచి హృదయంతో ఈ సినిమా తీశారు. చేనేత కళాకారులు,వారి సమస్యలను సమాజానికి చూపించాలనుకోవడం అభినందనీయం.సోషల్ రిలవెంట్ టాపిక్ ఇది,ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది అన్నారు.అనంతరం చిత్ర యూనిట్‌కు సంబంధించిన ఇతర వివరాలను సురేష్‌బాబు అడిగి తెలుసుకున్నారు.తమ మూవీ ట్రైలర్‌ను సురేష్‌బాబు విడుదల చేయడం పట్ల నిర్మాత చిరందాసు ధనుంజయ ఆనందం వ్యక్తం చేశారు.ఎంతో అనుభవం ఉన్న నిర్మాత సురేష్ బాబుకు ట్రైలర్ నచ్చడం,సినిమా గురించి అడిగి తెలుసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ట్రైలర్ కంటే సినిమాలో ప్రేక్షకులకు ఆకట్టుకునే ఎన్నో అంశాలున్నాయన్నారు.త్వరలోనే ది అవార్డ్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని తెలిపారు.ఈ చిత్రంలో శివరామ్ రెడ్డి,సాయి చందన జంటగా నటించగా బన్నీ అభిరన్ కీలకపాత్ర పోషించారు.ప్రశాంత్ మార్క్ సంగీతాన్ని అందించగా లింగగౌడ్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశారు.రాజ్ చెన్నూరి,పవన్ ఎడిటింగ్ చేశారు.

పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిని సస్పెండ్ చేయడం ఖాయం



నవతెలంగాణ-అడ్డగూడూరు

కాంగ్రెస్ పార్టీలో ఉంటూ సీనియర్ నాయకులమంటూ చెప్పుకుంటూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే ఎంతటి వారినైనా కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేస్తామని అడ్డగూడూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్ అన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తల ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ... అడ్డగూడూరు మండలంలో కొందరు సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీని విచ్ఛిన్నం చేస్తూ పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ పార్టీ నాయకుల మధ్య చిచ్చు పెడుతున్నారు అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎవరైనా మన ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో పనిచేయలన్నారు, ఏమైనా సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలి తప్ప పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే మాత్రం కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయడం ఖాయమన్నారు. మోత్కూర్ లో ఈనెల మూడో తారీఖున ఎస్సీ కార్పొరేషన్‌చైర్మెన్ నగరి ప్రీతంకు, జిల్లా ఉపాధ్యక్షుడిగా పైళ్ళ సోమిరెడ్డికి సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని పలువురు పార్టీ వ్యతిరేకులు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగిందని ఆ సన్మానం కార్యక్రమానికి మాకు ఏం సంబంధం లేదన్నారు. మండల పార్టీ అధ్యక్షునికి తెలవకుండా ఏ కార్యక్రమం నిర్వహించిన ఎంతటి వారైనా కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ కై పనిచేసిన వారికే మొదటిగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కష్టపడ్డ నాయకులకే టికెట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ నిరంజన్‌రెడ్డి, మోత్కూర్ మార్కెట్ వైస్‌చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటికాల చిరంజీవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల సాగర్, చిత్తలూరు సోమయ్య , బాలెంల సైదులు, చెరుకు వెంకన్న, మంటిపల్లి గంగయ్య, గోలి రాంరెడ్డి, మేకల పవన్, గుత్త వినోద, ముత్తమ్మ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



క్రీడలు మానసిక, దృఢత్వానికి దోహదపడతాయి

ఇన్‌స్పెక్టర్ షీ టీమ్ కరుణాకర్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

క్రీడలు అనేవి మానసిక ఉల్లాసం,ఆరోగ్య దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని. ఇన్స్పెక్టర్ షీ టీమ్ కరుణాకర్ అన్నారు.యూత్ ఫర్ సేవ ఎన్జీవో వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కోమటిరెడ్డి ప్రతీక్ జూనియర్ కళాశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఆదివారం ఈ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడుతూ . డ్రగ్స్ వాడకం పట్ల కలిగే అనర్థాలను గూర్చి అవగాహన కల్పించారు. . అదే విధంగా ర్యాగింగ్ పై సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు వివరించారు.